# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,128 | పేజీలు -12 | శుక్రవారం - 06 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## రాజ్యసభకు నితీష్.. బీహార్ సీఎం రేసులో ఇద్దరు?




పాట్నా: బీహార్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోనున్నట్లు నితీష్ కుమార్ అధికారికంగా ప్రకటన చేశారు. తాను రాజ్యసభకు వెళ్తున్నట్లు క్లారిటీ ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో తదుపరి బీహార్ ముఖ్యమంత్రి ఎవరు? అనే చర్చ మొదలైంది. అయితే, బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన బీహార్ సీఎం నితీశ్ కుమార్




పాట్నా: బీహార్ సీఎం నితీశ్ కుమార్.. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి ఖ్యాతి సింగ్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ నామినేషన్ పేర్లను అందజేశారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసినట్లు నితీశ్ తన ఎక్స్‌లో వెల్లడించారు.

## ఇరాన్ అణ్వాయుధాలు వదిలేస్తుందా?... మంత్రి వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన అధికారిక మీడియా




అమెరికా, ఇజ్రాయెల్‌తో నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్న ఇరాన్ అమెరికా సంతృప్తికర ఆఫర్ ఇస్తే అణు కార్యక్రమాన్ని నిలిపివేసే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించినట్లు వార్తలు

# తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

- తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కవిత
- రేణిగుంట విమానాశ్రయంలో జై ఆంధ్ర అంటూ నినాదం
- తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య




అమరావతి: తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

## 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు

- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం




హైదరాబాద్: తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,

## యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు: ప్రధాని మోదీ

- ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు
- చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం అని ఉద్ఘాటన
- ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన
- వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం
- విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు,







## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు: కేటీఆర్

బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్

## తెలంగాణ మహిళలకు ఉమెన్స్ డే గిఫ్ట్..

### రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనుంది




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని కోట్లాది మంది మహిళల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 46 లక్షల మంది

## జగన్ జీతం తీసుకోవడం లేదు




- వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాకపోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం
- గవర్నర్ ప్రసంగం రోజున సభలో కాసేపు ఉన్నంత మాత్రాన అది పూర్తి హాజరు కాదని వ్యాఖ్య
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదన్న స్పీకర్

# ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

- కుటుంబ నియంత్రణ నుంచి పాపులేషన్ మేనేజ్‌మెంట్ వైపు ఏపీ అడుగులు
- 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం వృద్ధులే ఉండే ప్రమాదం
- పిల్లలు లేని వారికి ఐవీఎఫ్ ద్వారా ప్రభుత్వమే సాయం చేస్తుంది
- ముసాయిదా పాలసీపై నెల రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ







అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత కీలకమైన 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' (జనాభా నిర్వహణ) విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో కీలక ప్రకటన చేశారు. దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఫ్యామిలీ ప్లానింగ్' విధానం నుంచి ఇకపై 'పాపులేషన్ కేర్' వైపు దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సిద్ధం చేసిన ముసాయిదా పాలసీని సభలో ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో జననాల రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) ఆందోళనకరంగా పడిపోతోందని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా వివరించారు. 1993లో 3.0గా ఉన్న ఫెర్టిలిటీ రేటు ప్రస్తుతం 1.5కు పడిపోయిందని తెలిపారు.

## ఏపీలో 'డ్రైవర్ కమ్ గైడ్'.. పర్యాటక రంగంలో దేశంలోనే తొలి ప్రయోగం




- ఏపీలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'డ్రైవర్ కమ్ గైడ్' విధానం
- రాష్ట్ర పర్యాటక శాఖ, ర్యాపిడో సంస్థల మధ్య కీలక ఒప్పందం
- విజయవాడలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభం.. తర్వాత ఇతర నగరాలకు విస్తరణ
- ర్యాపిడో యాప్‌లోనే పర్యాటక ప్రాంతాల వివరాలు, గైడ్ సేవలు

## అది ఒక కులంపై మరో కులం చేసిన దాడి: కాపు నేతల సమావేశంలో అంబటి రాంబాబు




- కరణం ధర్మశ్రీ నివాసంలో కాపు నేతల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్
- తన ఇంటిపై దాడిని చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారన్న అంబటి
- ఎర్ర బుక్కులకు భయపడేది లేదని వ్యాఖ్య

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం




తల్లాడ మార్చి :లోకల్ గైడ్ :మండల పరిధిలో జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా ఉన్న గ్రామ సరిహద్దు సూచిక బోర్డులు అఘోర రమ్యంగా ఉన్నవి. పాదచారులు ప్రయాణికులు ఎటు పోవాలో తెలుసుకోలేని సందిగ్ధంలో ఉన్నారు. ఈ బోర్డుల ద్వారా కొన్ని సందర్భాల్లో ప్రయాణికులు ఒక దగ్గరికి వెళ్లిపోగా, మరో దగ్గరికి వెళ్లి సమయాభావం అయినా సందర్భాలు ఎన్నో ఉన్నాయి. రోడ్డుకు ఇరుపక్కల ఉన్న సూచిక బోర్డులో పేర్లు సరిగా లేవు కల్లూరు లోకారం గూడూరు రామచంద్రపురంకొత్త వెంకటగిరి, అదే విధంగా కొన్ని శిధిలా వ్యవస్థలో ఉన్నవి. మండల ప్రజానికం త్వరతగతిన ఈ సూచికబోర్డులు డివిజన్ స్థాయిలో ఏర్పాట్లు సరి చేయమని తెలియజేస్తున్నారు. ఈ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్ల కొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగి,ప్రాణ నష్టం కూడా జరుగుతుందని స్థానిక ప్రజలు వాపోయారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు కలిసి దాడి చేయటానికి తీవ్రంగా ఖండించండిమాస్ లైన్




తల్లాడ:లోకల్ గైడ్ :తల్లాడ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు కలిసి యుద్ధం చేయటాన్ని ఖండిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్ కే లాల్మియా మాట్లాడుతూ ఆయిల్ సంపద ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచ పోలీసు ట్రంప్. ఇరాన్ వద్ద అను అస్త్రాలు ఉన్నాయనే పేరుతో. ప్రపంచంలో న్యూక్లియర్ బాంబులు అమెరికా ఇజ్రాయిల్ వద్ద మాత్రమే ఉండాలి. వేరే దేశాల్లో ఆ బాంబులు ఉన్నాయని పేరుతో దాడులు చేయటం ట్రంప్ కు వెన్నతో పెట్టిన విద్య. జనవరిలో వెనిజులా దేశం పై దాడి చేసి ఆదేశ అధ్యక్షుని ఎత్తుకెళ్లి ఆ దేశాన్ని తన అదుపులోకి తెచ్చుకుంది. ఇరాన్ దేశ సౌరబామాధికారం పై ప్రజల నివాస స్థలాలపై చిన్నపిల్లలపై బాంబుల వర్షం కురిపించడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా అమెరికా ఇజ్రాయిల్ దేశాలు యుద్ధ దాడుల నుండి వెనక్కి తగ్గాలని శాంతి చర్చల ద్వారా సమస్యల పరిష్కరించుకోవాలని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ దాడులను ఖండించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు నారాయణ బిక్షం రామకృష్ణ విష్ణువర్ధన్ వెంకటేశ్వర్లు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు: కలెక్టర్ హైమావతి







సిద్ధిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి 5:జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు అత్యంత లాభదాయకమని, రైతులు పంట మార్పిడి చేపట్టి ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు సూచించారు. గురువారం దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా రైతు చింతరాజు వ్యవసాయ క్షేత్రంలో 12 ఎకరాల విస్తీర్ణంలో కలెక్టర్ ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. జిల్లాలో ఇప్పటివరకు 14,200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ మంది రైతులు వరి సాగుపైనే ఆధారపడుతున్నారని, పంట మార్పిడితో కూరగాయలు, తోటల పెంపకం, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ ఎకరాకు రూ.50 వేల వరకు మొక్కలు, డ్రిప్, నిర్వహణ ఖర్చుల కోసం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు సాగు నిర్వహిస్తే నాలుగో సంవత్సరం నుంచి రైతులకు ఆదాయం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కాలంలో అంతర పంటలుగా అరటి, కోకో వంటి పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులు ప్రభుత్వ ఉద్యోగుల వేతనానికి సమానంగా నెలవారీ ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను ఇతర రైతులకు తెలియజేసి ప్రోత్సహించాలని, జిల్లాలో పంట మార్పిడిని విస్తృతంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, తహసీల్దార్ సంజీవ్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.'

## ప్రజాపాలనప్రగతి ప్రణాళికను పగడ్బందీగా అమలు చేయాలి: కలెక్టర్ హైమావతి




సిద్ధిపేట జిల్లా బ్యూరో(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 5:జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంను 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ ఏఈలు, ఏపీఎంలతో జూమ్ సమావేశం నిర్వహించి కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, వైద్యం, వనమహోత్సవం, తాగునీటి సరఫరా, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహలక్ష్మి, రూ.500 గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాల గురించి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో రూఫ్ స్థాయిలో ఉన్నవాటిని త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సంవత్సరం లబ్ధిదారుల ఎంపికలో పూరీ గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులను కొనసాగిస్తూ ఉపాధి హామీలో కూలీల శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మాస్టర్ జనరేట్‌లో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్పందిస్తూ రోజువారీగా మానిటరింగ్ చేయాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యను ఆదేశించారు.

## పెనుగంచిప్రోలు లో తొలిబోనం ఎత్తిన ఎమ్మార్పీఎస్ అధినేత ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ



ఎన్టీఆర్ జిల్లా: పెనుగంచి ప్రోలు:లోకల్ గైడ్ :ఎన్టీఆర్ జిల్లాలోని పెనుగంచి ప్రోలులో శ్రీ తిరుపతమ్మ వారి జాతర సందర్భముగా తొలి బోనం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎత్తారు.... ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ గారి వెంట స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 05(లోకల్ గైడ్ న్యూస్):పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబందించి రికార్డులను సీపీ పరిశీలించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

### నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానంద్....వెల్లడి



జిల్లా ప్రతినిధి మార్చి05(లోకల్ గైడ్ న్యూస్):గురువారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిననర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానంద్. ఈ సందర్భంగా పెండెం లక్ష్మి రామానంద్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నర్సంపేట పట్టణ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాల తో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుణ్ని ప్రార్థించారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం అనంతరం దేవాలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. నర్సంపేట పట్టణ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రశ్నే పురోగతికి సోపానం: సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ సీహెచ్.మోహన్ రావు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో గురువారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిట్స్ పిలాని, హైదరాబాద్ బయోలాజికల్ సైన్సెస్ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎమెరిటస్, సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్. మోహన్ రావు కీలకోపన్యాసం చేశారు. ప్రశ్నించే స్ఫూర్తి, ఉత్సుకత, విమర్శనాత్మక ఆలోచన శాస్త్రీయ పురోగతికి కీలకమని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో అపారమైన జ్ఞానం, ప్రతిభ ఉన్నప్పటికీ వాస్తవ సమస్యలకు జ్ఞానాన్ని అనుసంధానించడంలో లోపాలు ఉన్నాయని ఆయన అన్నారు. విద్యార్థులు పరిశోధన అవకాశాలు, ఫెలోషిప్‌లు, డాక్టోరల్ అధ్యయనాలను చురుకుగా స్వీకరించాలని సూచించారు. 'సైన్స్‌లో భారతీయ మహిళలు–వికసిత్ భారత్‌ను ఉత్ఢ

## ప్రజా సేవలో ముందుకు వస్తున్న పార్ నంది శ్రీకాంత్

-నాణ్యత గల నిర్మాణాలతో మంచి పేరు తెచ్చుకున్న పార్ నంది కాన్ స్ట్రక్షన్

-బీఆర్ఎస్ పార్టీ ఆశయాలతో ప్రజలకు సేవ

-కెటిఆర్, ఎమ్మెల్యే ఏం.కె.రావు సహకారంతో మీ ముందుకు వస్తున్న పార్ నంది శ్రీకాంత్

PARNANDHI CONSTRUCTION



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా వ్యాపార రంగంలో ఒక బిల్డర్‌గా మంచి గుర్తింపు పొందిన పార్ నంది శ్రీకాంత్, తన సంస్థ పార్ నంది కాన్ స్ట్రక్షన్ పేరుమీద నాణ్యత గల భవనాలు నిర్మిస్తూ విశ్వసనీయతను సంపాదించుకున్నారు. సమయానికి పనులు పూర్తి చేయడం, సరసమైన ధరలకు గృహాలను అందించడం ద్వారా ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇల్లు నిర్మాణం అనేది కేవలం వ్యాపారం కాదని, ఒక కుటుంబానికి భవిష్యత్తు పునాది వేయడమే అన్న దృక్పథంతో ఆయన నిర్మాణ రంగంలో ముందుకు సాగుతున్నారు. పారదర్శకత, నాణ్యత, వినియోగదారుల నమ్మకం–ఈ మూడు సిద్ధాంతాలతో "పార్ నంది కాన్ స్ట్రక్షన్" స్థానికంగా విశేష గుర్తింపు పొందింది. అలాగే రాజకీయ రంగంలో కూడా చురుకుగా ముందుకు వచ్చిన పార్ నంది శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అండదండలతో కార్పొరేటర్ గా ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నారు. అంతకు ముందే నుండే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమన్వయం కలిగి, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాబోయే సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కార్పొరేటర్‌గా ప్రజల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, పారదర్శకత, సేవా భావంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

## భూమి కొనుగోలు ముందు పరిశీలించాల్సిన పత్రాలు..నిపుణుల సూచనలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భూమి కొనుగోలు చేసే సమయంలో పలు ముఖ్యమైన డాక్యుమెంట్ల ను తప్పనిసరిగా పరిశీలించాల్సి న అవసరం ఉందని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. సరైన పత్రాలను ధృవీకరించ కుండా భూమి కొనుగోలు చేస్తే భవిష్యత్తులో వివాదాలు, న్యాయ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. భూమి కొనుగోలు చేయడానికి ముందు ముఖ్యంగా టైటిల్ డీడ్, పట్టాదారు పాస్‌బుక్, రికార్డు పత్రాలు, ఎంకంబ్రెన్స్ సర్టిఫికేట్ (ఈసి), ల్యాండ్ కన్వర్షన్ పత్రాలు, మ్యూటేషన్ డాక్యుమెంట్లు, అలాగే అడంగల్ (పహాణీ) వంటి రికార్డులను పూర్తిగా పరిశీలించడం అవసరం. టైటిల్ డీడ్ ద్వారా ఆ భూమికి అసలు యజమాని ఎవరో స్పష్టంగా తెలుస్తుంది. ఎంకంబ్రెన్స్ సర్టిఫికేట్ (ఈసి) ద్వారా ఆ భూమిపై ఎలాంటి అప్పులు లేదా కేసులు ఉన్నాయా అనే విషయం తెలుసుకోవచ్చు. ల్యాండ్ కన్వర్షన్ పత్రం ద్వారా వ్యవసాయ భూమిని గృహ నిర్మాణం లేదా వాణిజ్య అవసరాలకు మార్చారా లేదా అనేది నిర్ధారించవచ్చు. అదే విధంగా మ్యూటేషన్ డాక్యుమెంట్ ద్వారా భూమి యాజమాన్యం మార్పు రికార్డులలో నమోదు అయిందా లేదా అనేది తెలుసుకోవచ్చు. అడంగల్ (పహాణీ) ద్వారా భూమి రకం, సాగు వివరాలు, యజమాని పేరు వంటి సమాచారం లభిస్తుంది. కాబట్టి భూమి కొనుగోలు చేసే ముందు ఈ పత్రాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైతే న్యాయ నిపుణుల సలహా తీసుకుని ముందుకు సాగితే భవిష్యత్తులో సమస్యలు ఎదురుకాకుండా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

# రాజ్యసభకు వేం.నరేందర్ రెడ్డి ఖరారు

### -కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ నుంచి ఖాళీ కానున్న రాజ్యసభ సీట్లలో ఒకదానికి వేం.నరేందర్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాలలో ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ వ్యూహాత్మక అవసరాలు, సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని ఈ ఎంపిక చేసినట్లు సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతోనే ఈ ఎంపిక జరిగిందని రాజకీయ వర్గాలలో చర్చ సాగుతోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి సలహాదారుగా (క్యాబినెట్ హోదా) కొనసాగుతున్న వేం.నరేందర్ రెడ్డి పార్టీకి నమ్మకస్తుడైన నాయకుడిగా గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతాలలో బలమైన పట్టు, ప్రజా సమస్యలపై స్పందన, అభివృద్ధి అంశాలపై దృష్టి ఆయన రాజకీయ శైలిలో ప్రధాన లక్షణాలుగా చెప్పబడుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన ఆయన రాజకీయ ప్రస్థానం గ్రామ స్థాయి సమస్యల పరిష్కారంతో ప్రారంభమైంది. మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా సేవలందించారు. నియోజకవర్గ పునర్విభజన తర్వాత రాజకీయ పరిస్థితుల ప్రభావంతో ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ పార్టీ పట్ల నిబద్ధత కొనసాగించారు. మొదట తెలుగు దేశం పార్టీ నుంచి రాజకీయాలలోకి ప్రవేశించిన ఆయన 2017లో కాంగ్రెస్‌లో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.రాజ్యసభ ఎన్నికలు 2026 మార్చి 16న జరగనున్నాయి. ఒక సీటుకు ఇప్పటికే సీనియర్ నేత అభిషేక్ మానుస్ సింఘ్వి పేరు ఖరారు కాగా, రెండో సీటు కోసం తీవ్ర పోటీ నెలకొంది. చివరికి అధిష్ఠానం వేం.నరేందర్ రెడ్డిని ఎంపిక చేసింది. ఈ సందర్భంగా షాద్‌నగర్ కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ నిర్ణయం దోహదం చేస్తుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## ధర్మారం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి



సిద్ధిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 5:దుబ్బాక మండలం ధర్మారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం, ఆలుగడ్డటమాటా కూర, టమాటా చారు నాణ్యతను



పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ ప్రకారం రుచికరంగా వంట చేసి విద్యార్థులకు అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల హాజరు మేరకు సరిపడా ఆహారం సిద్ధం చేసి వడ్డించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.అనంతరం పాఠశాలలో తిరుగుతూ నాలుగో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. విద్యార్థులతో పద్యాలు, కథలు చదివించి అభినందించారు. పాఠ్యాంశాలతో పాటు గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి కథల సారాంశం తెలుసుకోవాలని సూచించారు. పద్యాలను బిగ్గరగా పలుమార్లు చదివితే కంఠస్థం అవుతాయని తెలిపారు. చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలని, మధ్యాహ్న భోజనం బాగా తినాలని విద్యార్థులకు సూచించారు

## రూ.4 లక్షల సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు..

### మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయ చంద్ర



మధిర, మార్చి 05 ( లోకల్ గైడ్):తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కాకుండా,సాగులో లేటెస్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు డ్రోన్లను 40% సబ్సిడీ తో ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది.రైతులకు శ్రమ తగ్గించి,దిగుబడి పెంచడమే ఈ పథకం వెనుక ఉన్న లక్ష్యం.ఒక్కో డ్రోన్ కొనుగోలుపై 40% శాతం సబ్సిడీ లేదా గరిష్టంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇవ్వనున్నారు.ఈ పథకంలో మొదటి విడతలో భాగంగా మధిర డివిజన్ లో రెండు డ్రోన్లను సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుంది.నేరుగా రైతులకే కాకుండా,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,ప్రాథమిక సహకార సంఘాలకు, మహిళా సంఘాలకు,మంజూరు చేయడం జరుగుతుంది.వ్యవసాయంలో డ్రోన్ల తో పొలాల్లో పురుగు మందులు,సూక్ష్మ పోషకాలను పిచికారీ చేయడానికి కేవలం నిమిషాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు.దీనివల్ల సమయం దాదాపు 80% శాతం వరకు ఆదా అవుతుంది. అంతేకాకుండా,మందులు పంట అంతటా సమానంగా పడటం వల్ల పురుగుల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుంది.కూలీల కోసం వెతకాల్సిన అవసరం లేకుండా,ఖర్చు కూడా భారీగా తగ్గుతుంది.ఈ పథకం కింద లబ్ధి పొందలనుకునే రైతులు తమ మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చెయ్యవచ్చు.అక్కడ సబ్సిడీ శాతం,అర్హతలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయి.వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు మంజూరు చేయబడును...

## శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం 22వ వార్షికోత్సవం






మిర్యాలగూడ మార్చి 5 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ పట్టణం విద్యానగర్ లో వెలసిల్లిన శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలను రెండు రోజులుగా వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. మొదటిరోజు బుధవారం నాడు కలశస్థాపన మూలవిరాట్ కు అభిషేకం, గణపతి హోమం నిర్వహించారు. రెండవ రోజు గురువారం నాడు సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణాన్ని వేద పండితులచే శాస్త్రోక్తంగా వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. భైరవభట్ల సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఈ కళ్యాణ వేడుకని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినట్లు శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు కాటేపల్లి నరసింహామూర్తి శర్మ, పులి కృష్ణమూర్తి శర్మ తెలిపారు. అనంతరం కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి కృష్ణమోహన్, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, విశ్వనాథ వరప్రసాద్, కృష్ణమూర్తి శర్మ మరియు భక్తులు పాల్గొన్నారు.

## మద్దూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నేతల బహిష్కరణ

### బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ ఆర్ రెడ్డి



నారాయణపేట, మార్చి 5(లోకల్ గైడ్ తెలంగాణ )మద్దూరు మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నాయకులు ఎం.డి. సలీం, జి. వీరరెడ్డి పై క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటూ పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించినట్లు నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేం దర్ రెడ్డి తెలిపారు.పార్టీ నియ మావళిని ఉల్లంఘించడం, పార్టీ నిర్ణయాలకు వ్యతిరే కంగావ్యవహరించడం, క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన కార ణంగా ఈ నిర్ణయం తీసుకు న్నట్లు వెల్లడించారు. మున్సి పల్ ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారనే అభిప్రా యం వ్యక్తమైందని తెలిపారు.పార్టీ శ్రేయస్సు దృష్ట్యా క్రమ శిక్షణ అత్యంత ముఖ్యమని, పార్టీ ఆదర్శాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## మండలాలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వేపూరి



నారాయణపేట మార్చి 5(లోకల్ గైడ్ తెలంగాణ ) నారాయణపేట నియోజక వర్గంలో కొత్తగా మూడు మండలాలు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఏర్పడ్డాక మరిచి పోయారని నారాయణపేట మండల బి ఆర్ ఎస్ అద్యక్షుడు వేపూరి రాములు ఒక ప్రకటనలో విమర్శించారు.ఎన్నికల ప్రచారంలో సి ఎం.రేవంత్ రెడ్డి,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నియోజక వర్గంలో కొత్తగా కోటకొండ,కోయిల్ కొండ,కానుకుర్తి మూడు మండలాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి గెలుపొందారని అన్నారు.మూడు మండలాలు ఏర్పాటు అయితే ప్రజలకు పాలనా సౌలభ్యం అవుతుందని కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించారని అన్నారు.కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల పూర్తి అయినా నేటి వరకు ఏర్పాటు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసిందని అన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు నారాయణపేట నియోజకవర్గంలో కోటకొండ, కోయిల్ కొండ,కానుకుర్తి మండలాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే రానున్న రోజుల్లో ఈ ప్రజలే కాంగ్రెస్ కు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ను

## సన్మానించిన రిటైర్డ్ టీచర్



నారాయణపేట మార్చి 5(లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట మున్సిపాలిటీలో మూడో వార్డు నుంచి ఎన్నికైన కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ను గురువారం మక్తల్ కు చెందిన రిటైర్డ్ టీచర్ పాడువల్లి జనార్ధన్ ముదిరాజ్ నారాయణపేట కు వచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జనార్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇదివరకు ఉన్న అనుభవాన్ని క్రోడీకరించి వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఇంత దూరం వయసు పై బడిన వచ్చి తనను సన్మానించినందుకు కాకర్ల నారాయణమ్మ కృత్ఞతలు తెలిపారు.పెద్దల ఆశీస్సులు ఉండాలని ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని అన్నారు.

## చిన్నారులకు అన్నప్రాసన చేసిన కౌన్సిలర్ కల్పన



నారాయణపేట మార్చి 5(లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట జిల్లా కేంద్రంలో నీఅంగన్ వాడి కేంద్రంలో బుధవారం 17వ వార్డు కౌన్సిలర్ కర్రె కల్పన రఘు రామయ్య చిన్నారులకు అన్నప్రాసన చేయించా రు.అలాగే 21వ వార్డు కౌన్సిలర్ కమలాపూర్ ప్రభాకర్,22వ వార్డు కౌన్సిలర్ రాజేష్ ఘాట్ పాలు, గుడ్లు,బాలామృతం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ల మాట్లాడుతూ గర్భిణిలు,బాలింతలు ప్రభుత్వం తరపున అందిస్తున్న పౌష్టికాహారాన్ని కచ్చితంగా అంగన్ వాడి సెంటర్ కు వచ్చి తీసుకోవా లని కోరారు.గర్భిణులు ప్రతి నెలా ఆశావర్కర్లు చెప్పే సలహాలు, సూచనలు పాటించి క్రమం తప్పకుండా ఆసుపత్రిలో పరీక్షలు చేయిం చుకోని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు,ఆయాలు,ఆశాలు,కమిటీ సభ్యులు మంగలి నర్సిములు మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి,పారిశుద్ధ్యం,నీటి ఎద్దడికి ప్రాధాన్యత



నారాయణపేట మార్చి 5(లోకల్ గైడ్ తెలంగాణ )గ్రామంలో ఉపాధి హామీ కింద ప్రజలకు ఉపాధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు మాగనూర్ మండలం అడివి సత్యారం గ్రామ సర్పంచ్ ఆనందమ్మ అన్నారు.గురువారం సర్పంచ్ ఆనందమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ లో ఏపీవో మన్యం మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీ లు కాలువల పూడికతీత పనులు, పండ్ల తోటల పెంప కం పనులు చేసి లబ్ధి పొందా లని అన్నారు.పనులకు హాజ రయ్యే ప్రతి కూలీనీ ఫీల్డ్ అసి స్టెంట్ పని ప్రదేశం లో ఫోటో తీసి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. కొలతల ప్రకారం పని చేస్తే రోజు కి 307 రూపా యలు ప్రభుత్వం చెల్లిస్తుంద న్నారు. పంచాయతీ కార్యద ర్శి,సర్పంచ్ ఆనందమ్మ, కార్యదర్శి ఏడుకొండలు మాట్లాడుతూ 100 శాతం టాక్స్ కట్టాలని, పరిశుభ్రత పాటించాలని, అందరు మరు గు దొడ్లు నిర్మించుకుని స్వచ్ఛ గ్రామం గా చేసుకుందామని అందుకు అందరు సహకరిం చాల్సిందిగా విజ్ఞప్తి చేశా రు.ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ హుస్సేన్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ నవకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు పావని, పల్లవి , లక్ష్మీ, మాజీ ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి, కుమ్మరి వీరేశ్, గోవింద రెడ్డి, వెంకట్ రెడ్డి,గ్రామ ప్రజలు, యువకులు, ఉపాధి కూలీలు హాజరయ్యారు.

## అందులకు అందుబాటులో లైబ్రరీ

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయ్ కుమార్




నారాయణపేట మార్చి 5(లోకల్ గైడ్ తెలంగాణ ) జిల్లా గ్రంథాలయంలో ఇక నుంచి అందులకు గ్రంధాలయం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ అన్నారు.గురువారం సవ్యవస్థను జిల్లా గ్రంథాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు కంప్యూటర్ నుంచి వినికిడి యంత్రంతో సమాచారం తెలుసుకుంటారని తెలిపారు.ప్రస్తుతానికి గ్రంథాలయంలో ఒక కంప్యూటర్ ఏర్పాటు చేశామని నూతన భవనంలో మరిన్ని కంప్యూటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.అంధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి యం. ప్రతాప్ సిబ్బంది పాల్గొన్నారు.

### దాసరి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుక హాజరైన...

జనగాం ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డి,ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్...







మధిర,మార్చి 05 (లోకల్ గైడ్): మధిర పట్టణం 20 వార్డ్ కి చెందిన దాసరి శ్రీనివాసరావు కుమార్తె వివాహం మధిర లోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు జనగాం ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డి కి స్వాగతం పలికారు.అనంతరం వారు వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర రూరల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొగ్గుల భాస్కర్ రెడ్డి,20వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ముత్తవరపు రాణి ప్యారి,20వ వార్డు మాజీ కౌన్సిలర్ వేముల శ్రీను,చిదిరాల రాంబాబు,నాగలవంచ రామారావు, వంగవీడు మాజీ సర్పంచ్ వీరా రాఘవ రెడ్డి,9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆళ్ళ నాగబాబు,మడుపల్లి బీఆర్ఎస్ పార్టీ బాధ్యుడు ఐలురి ఉమామహేశ్వర రెడ్డి,మాటూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపాటి కోటేశ్వరరావు,తదితరులు,పాల్గొని...నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు...

# అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవాన్ని

-పితృ స్వామిక సమాజంలో పురుష అహంకార ధోరణలు వెంటాడుతున్నాయి.-ఇక సిట్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి.

-శ్రామిక మహిళ హక్కుల సాధనకై ఉద్యమిద్ధాం శారు కవిత




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 5 : తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలోని గల మాదారం ఉమ్మడి పంచాయతీలోని పాత చనగలగడ్డ పాతూరు గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం పీ వో డబ్ల్యూ సెమినార్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పీ వో డబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం షారు కవిత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.... గత ఎండ్ల తరబడి పోరాడి సాధించుకున్న హక్కుల చట్టాలను వీరి వీరియం చేస్తూ మరోపక్క హక్కుల కోసం న్యాయం కోసం పోరాడే శక్తులను ఉక్కు పాదంతో అణిచివేస్తుంది. భారత గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు జాతీయ గ్రామీణ హామీ పథకంలో గణనీయంగా పాల్గొంటున్నారు-- ఏడి నీళ్లకు చన్నీళ్లు తోడైనట్లు -- ఈ ఉపాధి హామీ పథకం ఆర్థికంగా ఉపయోగపడేది ఉపాధి హామీ ఒక హక్కుగా ఉండేది ప్రభుత్వం జవాబు దారిగా ఉండేది కానీ దీనిని స్థానంలో -- వికాసిత్ భారత్ జి రామ్ జి,, అనే పదాన్ని తీసుకొచ్చారు 2025 ఇది దేశ చర్చని అంశంగా మారింది. 1991 నూతన ఆర్థిక విధానాలతో అసమానతలు ఇరపడ్డాయి ఉద్యమించారు, దానిని ఫలితంగా జాతీయ ఉపాధి హామీ చట్టంతో పాటు సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, అటవీ హక్కుల చట్టం లాంటి చట్టాలు వచ్చాయి వి అన్నిటిని రద్దు చేయకుండానే వాటిని లోపాల్నించి డొల్లగా మార్చడానికి అంటే-- కరి మింగిన వెల గ పండూలా" ఉండే మాదిరిగా చట్టాన్ని నిర్వీర్యం కాబోతున్నాయి. అప్పులు లేని ప్రభుత్వ ఆధారిత చట్టాలుగా మారబోతున్నాయి కార్మిక లోకం ఏళ్ళ తరబడి పోరాడి సాధించుకుంటున్న 44 చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్స్ ను నిరంకుశంగా అమలులోకి తెచ్చారు కార్మికులు అంతా ఆధునిక బానిసలుగా మారబోతున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక ప్రకారం ప్రతి8 నిమిషాలకు ఒక బాలిక అత్యాచారాలకు గురి అవుతుంది . భారతదేశంలో సెన్స్ వ్యాపారం చిన్న పిల్లలు అక్రమ రవాణా గురించి అత్యున్నత సుప్రీం కోర్ట్ కూడా తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది దీనిని బట్టి మన వ్యవస్థలు ఎలా పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు చారిత్రిక పోరాటాల ద్వారా నిర్మితమైన మొత్తం సమాజాన్ని నాగరికతను సక్రమంగా నూతన మార్గంలో వెనక్కి మళ్ళించే విశృత రాజకీయ ఆర్థిక సాంఘిక సంస్కృతిక ప్రాజెక్టును అమలు జరుగు తోంది. సమాజంలో సగం ఆకాశంలో సగం గా ఉన్న మహిళ సమాజాన్ని మనువాద -కు హారం ' బంధించడానికి కుట్ర పన్నుతుంది అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పీ వో డబ్ల్యూ రాష్ట్ర నాయకులు భాగ్య లక్ష్మి, రాణి, వార్డు నెంబర్ నాగమణి, లక్ష్మి, గ్రామ శాఖ కార్యదర్శి సక్కుబాయి, పాయం బోయమ్మ, సుహాసిని, మంజుల, రమణ, రజిత, వసంత, లక్ష్మి, ఆర్యం పొట్టెమ్మ, సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ కారేపల్లి, కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి ముఖ్య శివ నాయక్ గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ

## ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలెప్పుడు..?

ఆక్రమణకు గురైన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రభుత్వ భూముల్లో చర్ల తహసిల్దార్ వాటా ఉందా..?

రెవెన్యూ అధికారులే ప్రభుత్వ భూమిని కబ్జా చేసారా..?

చర్ల రెవిన్యూ వ్యవస్థపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు

ఎస్పీ భద్రాచలం అసెంబ్లీ

నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్




చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు పాయల మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ, బుధవారం సాయిబాబా టెంపుల్ ఏరియాలో నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగులు కొంత స్థలం బాగు చేసుకుని, రేకుల షెడ్డు వేసుకునే ప్రయత్నం చేసారు. కొందరు గ్రామస్తులు ఫిర్యాదు మేరకు తహసీల్దార్ శ్రీనివాస్ పుటాహుటీన రెవిన్యూ అధికారులను పంపించి, ఆ దివ్యాంగులు కట్టిన ఫెన్సింగ్ ని కట్ చేసి, సిమెంట్ పోల్సును విరిసి, అక్కడి రేకుల షెడ్డు ని కూల్చారని, ఈ ఘటనను మేము ఖండిస్తున్నామని అన్నారు. ఆ దివ్యాంగులు 2021లో కలెక్టర్ వాళ్లకి ఇల్లు ఏర్పాటు చేయమని ఇచ్చిన ప్రొసీడింగ్ లెటర్ ని ఈ దివ్యాంగులు తీసుకొని పది రోజుల క్రితం చర్ల రెవెన్యూ అధికారి తహసీల్దారుని ఫోన్లో సంప్రదిస్తే డిప్యూటీ తహసీల్దార్ ని నేరుగా కలిసి ఇల్లు ఇప్పించమని కోరగా, ఇల్లు ఇప్పించే పరిస్థితి ప్రస్తుతం లేదని వివాదాస్పదం కాకుండా ఉన్న ప్రభుత్వ భూమి చూసుకొని, అక్కడ ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేయమని రెవెన్యూ అధికారులు తెలిపారని, కలెక్టర్ ఆదేశాల మేరకు తోటి రెవెన్యూ అధికారులను కలిసిన తర్వాతనే ఆ దివ్యాంగులు అక్కడ ఇల్లు వేసుకోవడం జరిగిందన్నారు. కాబట్టి ఇది అధికారులకు తెలవకుండా జరిగింది కాదని, ఆ విధంగా ఆ ఇళ్లను కూల్చడం సరైనది కాదని, మేము అభిప్రాయం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ దివ్యాంగులపై ఫిర్యాదు ఇచ్చిన 2 గంటల్లోనే స్థానిక తహసిల్దార్ శ్రీనివాసు ఈ రకమైన చర్యలు తీసుకున్నారని, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి సంబంధించిన ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసి, అక్కడ ఫెన్సింగ్ వేశారని, ఇంటి నిర్మాణానికి పునాదులు తీశారని, ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, నిర్మించిన ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని, ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా, ఎన్ని ఆందోళన పోరాటాలు చేసినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, చిట్టచివరికి ఇప్పుడు ఆ ఇంట్లో ఎవరైనా ఉంటే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని చెప్పి ఊరుకున్నారని అన్నారు. ఈ దివ్యాంగుల స్తంభాలు పీకినట్లు వారి స్తంభాలు పీకలేదని, ఈ దివ్యాంగుల ఫెన్సింగ్ కట్ చేసినట్టు వారి ఫెన్సింగ్ కట్ చేయలేదని, ఈ దివ్యాంగుల ఇల్లు కూలగొట్టినట్టు వాళ్ళ ఇల్లు కూల గొట్టలేదని, ఈ విషయాన్ని చర్ల సమాజంలోని ప్రజలందరూ గమనించాలని కోరారు. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ భూముల ఆక్రమణదారుల పట్ల చర్ల తహసిల్దార్ శ్రీనివాస్ ఎందుకు అంత ప్రేమ కనబరుస్తున్నారని, వారి పట్ల తీసుకోవాల్సిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, ఆక్రమించి నిర్మించుకున్న ఇంట్లో కొందరు 8 నెలల బట్టి నివాసం ఉంటున్నారని, ఇది ఎందుకు తససిల్దార్ కు కనబడడం లేదని అన్నారు. చర్యలు తీసుకోకుండా ఎందుకు వాళ్ళ పట్ల సానుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఈ ద్వంద వ్యవహార శైలి కారణంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయానికి సంబంధించిన ప్రభుత్వ భూముల ఆక్రమణలో చర్ల తహసిల్దార్ కి వాటా ఉందేమోనని, లేదా భారీగా ఏమైనా ఆక్రమణదారుల నుండి తహసిల్దార్ కి ముడుపులు ముట్టాయేమోనని వారికి అనుమానం ఉదన్నారు. అలాంటిదేమీ లేనట్లయితే తహసిల్దార్ ఈ దివ్యాంగులు ప్రభుత్వ భూమిలో కట్టిన ఇళ్ల పట్ల వ్యవహరించిన తీరు లెక్కనే చర్ల తహసిల్దారు కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కూడా వ్యవహరించాలని, ఈ విధంగా వ్యవహరిస్తున్న చర్ల తాసిల్దార్ ద్వంద చర్యల కారణంగా రెవిన్యూ వ్యవస్థ పై చర్ల ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన రెవెన్యూ అధికారులే కంచే చేను మేరుస్తుందన్న చందంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇల్లులు నిర్మిస్తున్నారని, వీళ్ళపై ఎటువంటి చర్యలు చర్ల తహసిల్దార్ తీసుకోరని ఇప్పటికైనా మాటల్లో కాకుండా చర్ల తససిల్దార్ నిజాయితీని చేతల్లో చూపించాలని కోరుతున్నామన్నారు. 2021 నుంచి సదరు దివ్యాంగులకు ఇల్లు చూపించాలని కలెక్టర్ ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు వాళ్లకు ఇంటి స్థలం చూపించలేని దుస్థితిలో స్థానిక అధికారులు ఉండడం ఎంతో దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ఆ దివ్యాంగుల కుటుంబానికి కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక ఇల్లు మంజూరు చేయాలని, 5 సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ భూములను ఆక్రమించి, అక్కడ నిర్మించిన ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారిపై కేసులు నమోదు చేయకపోయినా, ఈ దివ్యాంగుల కుటుంబానికి ఇల్లు మంజూరు చేయకపోయినా ఊరుకోమన్నారు.

ఈ సమావేశంలో బీఎస్పి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే జే భాష, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాప భాస్కర్, పార్టీ సెక్టార్ అధ్యక్షులు సోయం శ్రీ మూర్తులు, పార్టీ సీనియర్ నాయకులు పడిగల వెంకట్, పార్టీ నాయకులు ధృవ, నరసింహారావు బాధిత దివ్యాంగులు పాల్గొన్నారు.

## దిశ దిన కార్యక్రమం లో పాల్గొన్న దండు ప్రవీణ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 5 : కారేపల్లి మండల పరిధిలోని బిక్య తండా గ్రామానికి చెందిన వంకుడోత్ మంగీలాల్ ఇంటివలా హార్ట్ స్ట్రోక్ తో మరణించిన విషయం విధాతమే. గురువారం నాడు మంగీలాల్ దశ దిశ కర్మ కార్యక్రమానికి స్థానిక పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ , ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అనుచరులతో కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. సర్పంచ్ మంగీలాల్ కుటుంబ సభ్యులను పలకరించి, మనోధైర్యాన్ని చేకూర్చి మంగీలాల్ చిత్రపటానికి పూల జల్లులతో ఘనంగా నీవాళ్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ ఎన్. నాయక్, పల్తీయా శివాజీ, భూక్యా కాసన్న, భూక్యా రాంజీ, అశోక్, వంకుడోత్ లక్క, గుగులోత్ వీరన్న, కుమ్మరి రాములు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ :(లోకల్ గైడ్ తెలంగాణ )పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నిర్మల్ పట్టణంలోని బుధవార్ పెట్ 38 వ వార్డులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పలు వీధుల గుండా తిరుగుతూ, రోజువారీగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి వసతి, తదితర సౌకర్యాలు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, వారికి రోజు తాగునీరు అందుతుందో లేదో, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు. ఇండ్లలో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి, చెత్త వాహనాలకు అందివ్వాలని పేర్కొన్నారు. చెత్తను బయట పారివేయరాదని సూచించారు. ఎవరికైనా సమస్యలు కలిగితే వెంటనే అధికారుల, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌళిక వసతులను కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు దృష్టికి వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వేసవికాలం ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా చెత్త వాహనాలను అన్ని వీధులలోకి తీసుకురావాలని వివరించారు. ప్రతిరోజు సమయానికి త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తూ, అవసరమైన వాటికి మరమ్మతులు చేయాలని చెప్పారు. డ్రైనేజీలలో తీసిన పూడికల చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని తెలిపారు. ఈ వార్డు పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ రాజు, వార్డు కౌన్సిలర్ నాందేడపు అన్నపూర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం తనయుడి వివాహ వేడుకలో


-సింగరేణి మండల కాంగ్రెస్ శ్రేణులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 5 : తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమార్క వివాహ వేడుక గురువారం రాజధాని హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. రాజకీయ, సినీ, సామాజిక రంగాలకు చెందిన హేమాహేమీలు హాజరైన ఈ వేడుకలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక ఆహ్వానం మేరకు సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు..వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పిలుపు మేరకు, సింగరేణి మండలంలోని భజ్యతండా గ్రామ పంచాయతీకి చెందిన ముఖ్య నాయకులు ఈ చారిత్రాత్మక వేడుకకు సాక్ష్యంగా నిలిచారు. ఎమ్మెల్యే వెంట వెళ్లిన వారిలో వాంకుడోత్ హనుమంతరావు, (సర్పంచ్) , మాలోత్ విగ్నేష్ నాయక్ (ఎమ్మెల్యే తనయుడు), అజ్మీర నారాయణ, అజ్మీర హేమ్లా, అజ్మీర నరేన్, అజ్మీరా రవి, హాట్కార్ రాంబాబు నాయక్, వీరితో పాటు సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తమ ప్రియతమ నేత, ఉపముఖ్యమంత్రి కుటుంబ శుభకార్యంలో పాల్గొనడం ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నూతన దంపతులు సూర్య విక్రమార్క జంట నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు భాగస్వాములు కావడం స్థానిక రాజకీయ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమం కేవలం వివాహ వేడుకగానే కాకుండా, పార్టీ నాయకుల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలపరిచే వేదికగా నిలిచింది పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేసినారు.

## పాపిరెడ్డి నగర్ వెనుక అక్రమ బోర్లు, వాటర్ ట్యాంకర్లపై

-చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి పిర్యాదు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి మండలం చందానగర్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం కొండల్ రెడ్డి అక్రమంగా నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్లపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ (ఎంఆర్వో) కు వినతి పత్రం సమర్పించారు. మదీనాగూడ సర్వే నెంబర్ 48 ప్రాంతంలోని స్ప్రింగ్ వాల్యూ వద్ద వాల్టా నిబంధనలకు విరుద్ధంగా బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ బోర్ల కారణంగా చుట్టుపక్కల కాలనీలలోని బోర్లు ఎండి పోతుండటంతో స్థానికులు వేల రూపాయలు ఖర్చు చేసి నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అంతే కాకుండా రాత్రి, పగలు వేగంగా సంచరిస్తున్న వాటర్ ట్యాంకర్లు ప్రమాదాలకు కారణమవు తున్నాయని, కొందరు డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం కూడా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాంకర్లలోని నీరు రోడ్లపై పడటంతో రహదారులు దెబ్బతిని ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాటర్ ట్యాంకర్లను వెంటనే అరికట్టి అక్రమ బోర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం కొండల్ రెడ్డి అధికారులను కోరారు. .

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.. మార్చి 5.(.లోకల్ గైడ్) జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆల్ఫా జూనియర్ కాలేజ్, వేదాంత జూనియర్ కాలేజ్ లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, శుభ్రమైన మూత్రశాలలు, ప్రథమ చికిత్సతో కూడిన మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ లేదా మాస్ కాపీయింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్షా హాలులోకి అనుమతించాలని పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. డి ఐ ఈ ఓ దస్రు నాయక్, అధికారులు ఉన్నారు.

# పేటలో ఘనంగా జిల్లా స్థాయి యువ విద్య పోస్టర్ మేళా పోటీలు

## ఎయిడ్స్ పై అవగాహన




నారాయణపేట మార్చి 5:(.లోకల్ గైడ్) ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ గురువారం నారాయణపేట లో జిల్లా స్థాయి యువ పోస్టర్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందరాజు మాట్లాడుతూ ఎస్‌సీఈఆర్టీ తెలంగాణ రాష్ట్ర జనాభా విద్య విభాగం ఆధ్వర్యంలో మరియు న్యాకో వారి సౌజన్యంతో యువస్థాయి విద్య ఎయిడ్స్ అవగాహన ,జీవన నైపుణ్యాలు అంశంపై జిల్లా స్థాయి పోస్టర్ మేళా పోటీలు నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విజయవంతంగా నిర్వహించ బడ్డాయనీ తెలిపారుఈ పోటీలలో జిల్లాలోని 84 పాఠశాలల నుండి (ప్రైవేట్ 10, కేజీబీవీ 10, ప్రభుత్వ/జిల్లా పరిషత్ 64) విద్యార్థులు పాల్గొని ఎచ్ ఐ వి,ఎయిడ్స్ అవగాహన, నివారణ చర్యలు, యువత ఆరోగ్య పరిరక్షణ, జీవన నైపుణ్యాలపై సృజనాత్మక పోస్టర్లను రూపొందించారు.పోటీల అనంతరం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ లక్ష్మీకాంత్, శ్రీధర్, పాల్గొని ఎచ్ ఐ వి సంక్రమణ విధానం, తీసుకో వాల్సిన జాగ్రత్తలు, అపో హలను తొలగించారు. విద్యార్థులుగా సమాజంలో అవగాహన పెంపొందించా ల్సిన బాధ్యత వంటి అంశా లపై కూలంకషంగా వివరించా రు.పోటీలలో విద్యార్థుల విభాగంలో ప్రథమ బహుమతి అర్జున్ (8 వ తరగతి, బహర్‌పేట్, కోస్గి) గెలుచుకోగా, రెండవ బహుమతి అఖిల (8వ తరగతి, కేజీబీవీ మద్దూర్) గెలుచుకున్నారు.అదే విధంగా ఉపాధ్యాయుల విభాగంలో ప్రథమ బహుమతి శ్రీను (జెడ్పీ స్కూల్ సర్జఖాన్‌పేట) గెలుచుకోగా, రెండవ బహుమతి రామచంద్ర రెడ్డి (జెడ్పీ గర్ల్స్, ఊట్కూరు) గెలుపొందారు.కార్యక్రమ నిర్వాహకులు విద్యాసాగర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన చెలిమి క్లబ్స్ ద్వారా విద్యార్థుల్లో కౌమార విద్య, జీవన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో నిర్వహిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్, జిసిడిఓ సంగీత, అలాగే జిల్లా రిసోర్స్ పర్సన్స్ వెంకటేష్ గణప, సంతోష్, అక్కల్ లక్ష్మణ్ వివిధ పాఠశాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకం : మాగనూరు ఎస్సై అశోక్ బాబు



నారాయణపేట మార్చి 5(.లోకల్ గైడ్) గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకమని అందుకోసం గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మాగనూర్ ఎస్సై అశోక్ బాబు సూచించారు. గురువారంజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మాగనూరు పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని సర్పంచు లు, ఉప సర్పంచులు గ్రామ పెద్దలు, యువతతో మాగనూ రు ఎస్సై అశోక్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో భద్రతపై అవగా హన కల్పించారు.ఈ సంద ర్భంగా ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల నేరాలను ముందుగానే గుర్తించడం, నేర స్థులను త్వరగా పట్టుకోవడం సులభమవుతుందని తెలిపారు.గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పం చులు, గ్రామ పెద్దల పాత్ర కీలకమని, గ్రామానికి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా అను మానాస్పదంగా తిరిగే వ్యక్తు ల వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయా లని సూచించారు.ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరిస్తూ గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సై అశోక్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు, యువత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 5:(.లోకల్ గైడ్) ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతు లను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగ లమని ఒక ప్రకటన తెలియజే శారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియా లని అనేక అవగాహన కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవి స్తుందని వాటిని అడ్డుకోవ డానికి అప్రమత్తత ప్రధా నాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటివి జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

# రాత్రి వేళల్లో భద్రతా కవచం

## -సైబరాబాద్ పోలీసుల ఫుట్ ప్యాట్రోలింగ్
## -దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న కార్యాచరణ




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా రాత్రి వేళలలో ఫుట్ ప్యాట్రోలింగ్‌ను పోలీసులు బలోపేతం చేశారు. కేవలం పెట్రోలింగ్ వాహనాల గస్తీకి పరిమితం కాకుండా, ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి భద్రతా భరోసా కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది వాహనాలను పక్కన పెట్టి ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్‌లు, నివాస కాలనీలు, చిన్న వీధులలో కాలినడకన పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచుతూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే రాత్రి సమయంలో పనిచేసే కార్మికులు, వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తున్నారు. అనుమానాస్పద కదలికలు కనిపించినప్పుడు వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఫుట్ ప్యాట్రోలింగ్ వల్ల వాహనాలు వెళ్లలేని ఇరుకైన సందులలో కూడా పోలీసులు పర్యటించ గలుగుతున్నారు. దీంతో అసాంఘిక కార్యకలాపాలు, అనుమానితుల కదలికలపై కట్టడి సాధ్యమవుతుందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా దుండిగల్ ఇన్‌స్పెక్టర్ పి.సతీష్ మాట్లాడుతూ..కాలినడక గస్తీ ద్వారా క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమగ్రంగా గమనించే అవకాశం ఉంటుందని, ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరుగుతుందని తెలిపారు. నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఈ విధానాన్ని నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. ఎస్ఐ రామ్మోహన్, పీసీలు రాజు, సాయి కుమార్, చిరంజీవి మాట్లాడుతూ..ఫుట్ ప్యాట్రోలింగ్ వల్ల అప్రమత్తత పెరిగి ప్రజలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తోందని, నేరాలను నివారించడంలో ఇది సమర్థవంతంగా సహాయపడు తోందని తెలిపారు. ప్రజల భద్రతలో పౌరుల సహకారం కూడా కీలకమని, అనుమానాస్పద పరిస్థితులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

# జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపెం సిద్దిపేటలో సమీక్ష



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 05: జాతీయ ఆహార భద్రత చట్టం2013ను పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించి ఆహార భద్రత పథకాల అమలుపై సమీక్షించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లాలోని 26 మండలాల్లో ఉన్న 686 చౌక ధరల దుకాణాల ద్వారా 3 లక్షల 33 వేల 332 ఆహార భద్రత కార్డుల కింద 10 లక్షల 37 వేల 262 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 6,583 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థలు మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. హాస్టళ్లలో మెనూ ప్రకారం




నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యతపై ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పేద పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంగన్వాడి టీచర్, ఆయా పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు. పోతిరెడ్డిపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా తూనికలు కొలతల అధికారి శివరంజని, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.

## విద్యార్థులతో భోజనం చేస్తూ ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 5.( లోకల్ గైడ్)విద్యార్థులు పరీక్షల సమయంలో భయపడకుండ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు . గురువారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలోకస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడుతూ వారి చదువు పై ప్రశ్నలు అడిగారు.గత సంవత్సరం జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల విద్యార్థులు పదో తరగతిలో 563 మార్కులతో టాప్ ర్యాంక్ సాధించిన విషయాన్ని గుర్తుచేసిన కలెక్టర్, ఈసారి 563 కంటే ఎక్కువ మార్కులు ఎంతమంది తెచ్చుకుంటారని? విద్యార్థులను అడిగారు. దీనికి పది మంది విద్యార్థినులు స్పందిస్తూ తాము 563 కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటామని సమాధానం ఇచ్చారు. విద్యార్థుల ధైర్యాన్ని అభినందించిన కలెక్టర్, వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకున్నారు. దీనిపై కలెక్టర్ విద్యార్థినులను ప్రోత్సహిస్తూ పరీక్షల సమయంలో భయపడకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.తరువాత హాస్టల్ సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, దోమలు ఉన్నాయా, బెంచీలు సరిపోతున్నాయా, మూత్రశాలలు బాగున్నాయా, ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్టల్ మెనూలో ఏ వంటలు చేశారో కూడా ప్రశ్నించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు. మండల తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య, ఎంఈఓ నరసింహ నాయక్, ఏవో సన్నీ రాజు, ప్రిన్సిపాల్ కే. రాజరాజేశ్వరి, ఇంజనీరింగ్ ఏఈ జ్యోతి, సంబంధిత అధికారులు. కలెక్టర్ వెంట ఉన్నారు .

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాదిలోపు గృహప్రవేశాలు చేయాలి.

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 5.(లోకల్ గైడ్) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాది లోపు గృహప్రవేశాలు చేయాలి- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి ఉగాది పండుగకు ముందే పూర్తిచేసుకుని గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం తిప్పర్తి మండలం, శిలార్మియా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు . పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పేద ప్రజలకు స్వంత గృహాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల సహాయంతో లబ్ధిదారులు తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారు రాయి కరుణమ్మ ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయిందని అడిగారు.అప్పులు తీసుకుని ఇళ్లు కట్టుకోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను పూర్తిచేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు .గ్రామాలలో రిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో మురుగు, చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని,ప్రైవేట్ స్థలాల్లో చెత్త వేస్తే సంబంధిత వ్యక్తులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, ఊరి అవతల చెత్త నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ,గ్రామాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా అధికారులతో కలిసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య ,హౌసింగ్ ఏఈ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదమ్ముల మధ్య గొడవ..తమ్ముడి హత్య కేసులో

## -ముగ్గురికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించిన న్యాయమూర్తి
## -సైబరాబాద్ క్రైమ్ డిసిపి..ముత్యం రెడ్డి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు తీర్పు వెలువరించిందని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహేంద్ర ప్రసాద్ మిశ్రా (29), ధర్మేంద్ర ప్రసాద్ మిశ్రా (45), బీరేంద్ర ప్రసాద్ మిశ్రా (37) అన్నదమ్ములు మాదాపూర్ పరిధిలోని సిద్ధిక్ నగర్‌లో అద్దె గదిలో నివాసం ఉండేవారు. 2016 నవంబర్ 18న వీరి మధ్య జరిగిన గొడవలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రాపై ముగ్గురు నిందితులు కత్తి, కిటికీ గాజు పలకతో దాడి చేశారు. ఈ దాడిలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రా గొంతు వద్ద తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 701/2016గా కేసు నమోదు చేసి నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనంతరం పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారణ పూర్తి చేసిన రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు-6 అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి సి.పావని నిందితులు ముగ్గురినీ దోషులుగా తేల్చి, ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# నేటి నుంచి జూన్ 12 వరకు చేపట్టే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి




## కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): నేటి నుంచి చేపట్టే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 12 వరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు కె.చంద్రా రెడ్డి, శ్రీనివాస్ లతో కలిసి జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, పట్టణాల్లో ప్రజలకు లబ్ది చేకూర్చిన పలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేవిధంగా చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులను అందరినీ భాగస్వాములు చేసి, జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాల్టీల్లో కార్యక్రమాలను టీమ్ వర్క్ తో చేపట్టాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ - అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళలు, పర్యావరణం వంటి ప్రభుత్వ రంగాలకు సంబంధించిన 10 థీమ్ లు ఉంటాయని, ప్రతి థీమ్ కొరకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. పని చేయక ముందు, పని చేశాక జరిగిన కార్యక్రమ ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంటేషన్ చేయాలని ఆదేశించారు. రోజువారీ కార్యక్రమాలు నివేదిక రూపంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. నేటి నుంచి జూన్ 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ అనే థీమ్ ఉంటుందని తెలిపారు అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమ ప్రారంభోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. తమ తమ కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా చేపట్టే ప్రతి పని ప్రజలకు స్పష్టంగా కనిపించాలని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ఎవరైనా అలసత్వానికి తావు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతం, జడ్పీ సి ఈ ఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, సిపిఓ సౌమ్య, పిడి డీఆర్డీఏ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరీష్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషురామ్, కె.రామవేశ్వరి దేవి, పద్మావతి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంపిఒలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు క్రీడ పోటీలు



లోకల్ గైడ్ /సంగారెడ్డి:సంగారెడ్డి కేంద్రంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగినుల కోసం వివిధ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్ పి. ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులతో కలసి కలెక్టర్ క్యారం, చెస్ వంటి క్రీడలను ఆడి అందరిని ప్రోత్సహించారు.మహిళలలో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినుల కోసం షటిల్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, క్యారం, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు. మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ మరియు జిల్లా కార్యదర్శి వేల్పూరు రవి ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల రాజ కుమారి, సుధామణి సమన్వయంతో కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావాలని వారు పేర్కొన్నారు.క్రీడల్లో విజేతలైన మహిళా ఉద్యోగినులకు అభినందనలు తెలుపుతూ నిర్వాహకులు తేది 9-3-2026 న బహుమతులు అందజేస్తారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు,సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి టీఎన్జీవోస్ సంఘం అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, హెచ్ డబ్ల్యూఓ రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షులు భాస్కర్, పంచాయతీ సెక్రెటరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బలరాం ప్రమోద్, సుధారాణి, నాగమణి, పద్మ, నర్సింలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ రెడ్డి, కృష్ణ, షకీల్ విజయ్ కుమార్, రమేష్, నాగేశ్వరరావు, జగన్, వెంకట్, సాయి నాల్గవ తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు షరీఫ్, నాగరాజు మరియు వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్షను విడనాడాలి

- సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య
- వికారాబాద్ జిల్లాలో ఫెడరేషన్ అడ్ హక్ కమిటీ ఏర్పాటు







లోకల్ గైడ్ వికారాబాద్, ఫిబ్రవరి 26: జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష,నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్లపైకొచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడుస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉండిపోయిందని ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా 252 జీవోను సమూలంగా సవరిశీ చుకోవాలి.

# 3వ వార్డులో సమస్యలు పరిష్కరిస్తున్న కౌన్సిలర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మూడో వార్డులో ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య గురువారం వార్డులో ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వార్డులోని అంబేద్కర్ నగర్,రవీంద్ర నగర్ లలో గత 2దశాబ్దాల అంధకార చీకటిని పారద్రోలి స్థానిక ప్రజలకు వెలుగులు అందించాలని ఆమె సంకల్పించింది.దశాబ్దాలుగా ఆ ప్రాంతాన్ని కమ్మేసిన చీకటి తెరలు త్వరలోనే తొలగిపోనున్నాయి.గత 20ఎళ్లుగా అభివృద్ధికి నోచుకోని అంబేద్కర్ నగర్,రవీంద్ర నగర్ వీధుల్లో ఇకపై విద్యుత్ కాంతులు విరజిమ్మనున్నాయి.అంతేకాకుండా ఈ ప్రాంతం గత 2 దశాబ్దాలుగా కనీస మౌలిక సదుపాయాలకు దూరంగా ఉంది.సాయంత్రం 6దాటిందంటే చాలు ఈ వీధులన్నీ అంధకారంలో కూరుకుపోతున్నాయి.కరెంట్ స్తంభాలు లేకపోవడం స్ట్రీట్ లైట్లు కూడా అమర్చలేని దుస్థితి నెలకొంది.చీకటి పడితే స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.మహిళలు,చిన్నపిల్లలు,వృద్ధుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.వార్డులో సమస్యలు గుర్తించిన వార్డు కౌన్సిలర్ సమస్యల పరిష్కారానికి నడుం బిగించడంతో క్షేత్రస్థాయిలో కదిలిన యంత్రాంగం ఈ దీర్ఘకాలిక సమస్యకు ముగింపు పలికేందుకు కదిలారు.లైన్‌మన్ అహ్మద్ పాషాతో కలిసి వార్డులో విస్తృత పర్యటన చేశారు.రవీంద్ర నగర్ మెయిన్ రోడ్డు నుండి మొదలుపెట్టి అంబేద్కర్ నగర్‌లోని ఇరుకు వీధుల వరకు ప్రతి అంగుళాన్ని వారు కాలినడకన పరిశీలించి,ప్రజల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఇక్కడ ఉన్న స్తంభాల సంఖ్య నామమాత్రంగా ఉండడంతో కౌన్సిలర్ సూచనల మేరకు కొత్త స్తంభాల ఏర్పాటుకు సర్వే పూర్తి చేసి నివేదిక సిద్ధం చేస్తున్నామని త్వరలోనే పనులు మొదలుపెడతాం అని తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు



తెలంగాణ ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణగూడలోని తాజ్ మహల్ హోటల్‌లో వేడుకలు

డి.మౌనిక కన్వీనర్,ఆర్టీఐ మరియు హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్, తెలంగాణ. విభాగం

కుత్బుల్లాపూర్ మార్చి 5 (లోకల్ గైడ్ ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకుని తెలంగాణ ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణగూడలోని తాజ్ మహల్ హోటల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 50 మంది సభ్యులు పాల్గొన్నారు. సమాజ సేవలో విశేష కృషి చేసిన మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.సామాజిక సేవకు గుర్తింపుసమాజం కోసం అంకితభావంతో పనిచేసిన మహిళలను గౌరవించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆర్టిఐ, హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్ అసోసియేషన్ కన్వీనర్ డి మౌనిక పాల్గొని మాట్లాడారు. మహిళలు మన కుటుంబాలకు, సమాజానికి వెన్నెముక వంటివారు, కానీ వారు తరచుగా తమ సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. సమాజ సేవలో నిరంతరం కొనసాగాలంటే మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అవసరమని అన్నారు. వేడుకలకే పరిమితం కాకుండా, వృద్ధుల సంక్షేమం కోసం ఈ వేదిక ద్వారా అసోసియేషన్ ప్రభుత్వానికి కొన్ని కీలక డిమాండ్లను సమర్పించింది.అత్యవసర పరిస్థితుల్లో వృద్ధులకు ప్రభుత్వ అతిథి గృహాలలో తక్షణ వసతి కల్పించాలి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వృద్ధులను ఆదుకోవడానికి ప్రత్యేకంగా 'వృద్ధుల సహాయ నిధి'ని ఏర్పాటు చేయాలి.స్థానిక పరిపాలనలో ముఖ్యంగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో వృద్ధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. తద్వారా వారి సమస్యలు విధాన నిర్ణయాల్లో ప్రతిబింబిస్తాయి.కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కన్వీనర్ కృతజ్ఞతలు తెలుపుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, వృద్ధుల గౌరవాన్ని కాపాడటం కోసం అసోసియేషన్ ఎల్లప్పుడూ పోరాడుతుందని పునరుద్ఘాటించారు.

# వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.......



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 05(లోకల్ గైడ్ న్యూస్):కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిమర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు .

అడిషనల్ ఎస్పీ రమేష్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 5.( లోకల్ గైడ్)నల్లగొండ పట్టణంలోని యాటకన్నా రెడ్డి కాలనీలో ఉన్న న్యూస్ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ రమేష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. క్రమశిక్షణ, బాధ్యతా భావం మరియు సేవా తత్వం ఉన్నప్పుడే నిజమైన నాయకత్వం సాధ్యమవుతుందని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని తెలిపారు పాఠశాల చైర్మన్ గంట్ల అనంత రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనలు పెంపొందించడానికి స్వపరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను, బాధ్యతలను అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలో తరగతులు నిర్వహించి, పాఠశాల నిర్వహణలో భాగస్వాములయ్యారు.విద్యార్థులు నాయకుల వేషధారణతో భారీ ర్యాలీ నిర్వహించారు మరియు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ , పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, స్పందన, ఫాతిమా, పర్వత రెడ్డి, జగన్ రెడ్డి, సాయి కృష్ణ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 05(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ( టి జి ఓ) ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, అంతర్జాతీయా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ( టి జి ఓ), హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో గురువారం రోజున హనుమకొండ ఐ డి ఓ సి లోని టి జి ఓ భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టి జి ఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా గెజిటెడ్ అధికారులకు క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహించారు, ఈ క్రీడా పోటీలలో మహిళా అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి శనివారం రోజు జరిగే కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, ఆకవరం శ్రీనివాస్ కుమార్, అధ్యక్షులు, హనుమకొండ జిల్లా, డాక్టర్ ప్రవీణ్ కుమార్ కార్యదర్శి హన్మకొండ, పిఎస్ ఫణి కుమార్ వరంగల్ కార్యదర్శి, సంజీవరెడ్డి, రాజేష్ కుమార్, మాధవరెడ్డి.టీజీవో విమెన్ వింగ్ ప్రతినిధులు మాధవి, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, శ్రీ ప్రియ, పవిత్ర, మాలతి, హేమలత, దీపిక, వింధ్య, చేతన, సౌజన్య, తన్వి, త్రివేణి, పవిత్ర, శృతి, పుష్పలత, రూపవతి, దుర్గాబాయి, దివ్య, మమత ప్రియాంక రాధిక రోహిణి లావణ్య రెడ్డి, వినీత, శృతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు తనిఖీ హనుమకొండ అదనపు కలెక్టర్..ఎన్ రవి





హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 05(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ హసన్ పర్తి, భీమారంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హసన్ పర్తి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, భీమారంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో సదుపాయాలను కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల మార్చ్ 5 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజక వర్గం రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చర్ కల్ గ్రామ పంచాయతీకి చెందిన బ్యాగరి ఎల్లయ్య(65) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు.ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చొంచోడు అభిమన్యు రెడ్డి కి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాపురి వెంకటయ్య గౌడ్, అనుపూర్ కర్నాకర్ గౌడ్,పశువుల కృష్ణయ్య,వగ్గు అనిల్ గౌడ్, బ్యాగరీ వెంకటయ్య, బ్యాగారి యాదయ్య, బ్యాగారి నాగేశ్వర్,మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఏపీ మార్క్‌ఫెడ్ 66వ పాలకవర్గ సమావేశం నిర్వహణ




నెల్లిమర్ల నియోజకవర్గం 2026 మార్చి 05:విజయవాడలోని ఏపీ మార్క్‌ఫెడ్ ప్రధాన కార్యాలయంలో 66వ పాలకవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ & నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు సంస్థ అభివృద్ధి,



రైతులకు మెరుగైన సేవలు అందించే కార్యక్రమాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. మార్క్‌ఫెడ్ కార్యకలాపాల పురోగతి, రైతులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొని, సంస్థను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలపై మార్గదర్శకాలు ఇచ్చారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అన్నెపు రామకృష్ణ, గుండుబోగుల నరసింహరావు, శశిభూషణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు మరియు మార్క్‌ఫెడ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## చింతలపూడి.గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం ఆ స్వరాజ్యంలో ఒక నోటు కి విలువ ఇస్తున్నారు తప్ప

### గాంధీ విగ్రహం లకు విలువ ఇవ్వలేదు



ఏలూరు జిల్లా, చింతలపూడి, )స్థానిక చింతలపూడి మోడల్ కాలనీ లో ఉన్న కమ్యూనిటీ హాల్ భవనం ముందు ఉన్నగాంధీ విగ్రహం చూస్తుంటే అ మహాత్ముడు కి మనము ఇచ్చి విలువ తెలుస్తుంది భావి తరాలకు.ఈ దేశాని స్వసంత్రం తెచ్చి పెట్టింది ఈ మహాత్ముడు అని చెప్పుకునే చూపించి ఈ విగ్రహాలను కాపాడండి ఈ దేశంనికి .ఈ రాష్టంనికి .సేవ చెయ్యక పోయినా పర్వాలేదు కానీ మనకు స్వసంత్రం తెచ్చి పెట్టిన అ మహాత్ముడి కి కనీస గౌరవం అయినా విగ్రహాలకు ఈ వాలని పట్టణ వాసులు కోరుకొంటున్నారు ప్రజా ప్రతినిధులు లారా అధికారులరా. ఈ ఒక్కసారి ఆలోచించండి ఒడవిగ్రహాలను..కాపాడండీ

## ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు రాజ్యలక్ష్మి పాల్గొనడం జరిగింది



ఏలూరు జిల్లా, కోయిలగూడెం, మార్చి 5 ఈరోజు కొయ్యలగూడెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఏలేటి భాస్కర్ వాళ్ళ అమ్మాయి ఓనీఫంక్షన్ లో పాల్గొన్న పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ తెల్లం బాలరాజు రాజ్యలక్ష్మి మరియు కొయ్యలగూడెం మండలం ఎంపీపీ గంజి మాల రామారావు రాష్ట్ర నాయకుడు చిటికెన శ్రీను పోలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏలేటి చంద్రం ఏలూరు జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చిడిపి రవి కొయ్యలగూడెం మండలం బీసీ సెల్ అధ్యక్షుడు మారిశెట్టి శ్రీను ఏలూరు జిల్లా సెక్రెటరీ నాగార్జున తమ్మిచ్చి బ్రహ్మయ్య ఈరోజు కొయ్యలగూడెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఏలేటి భాస్కర్ వాళ్ళ అమ్మాయి ఓనీఫంక్షన్ లో పాల్గొన్న పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ తెల్లం బాలరాజు రాజ్యలక్ష్మి మరియు కొయ్యలగూడెం మండలం ఎంపీపీ గంజి మాల రామారావు రాష్ట్ర నాయకుడు చిటికెన శ్రీను పోలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏలేటి చంద్రం ఏలూరు జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చిడిపి రవి కొయ్యలగూడెం మండలం బీసీ సెల్ అధ్యక్షుడు మారిశెట్టి శ్రీను ఏలూరు జిల్లా సెక్రెటరీ నాగార్జున తమ్మిచ్చి బ్రహ్మయ్య కొయ్యలగూడెం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూలపల్లి కాంతారావు కొయ్యలగూడెం టౌన్ ప్రెసిడెంట్ నూకల రాము కొయ్యలగూడెం టౌన్ వైస్ ప్రెసిడెంట్ పూలపల్లి రవికుమార్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యప్ప చిడిపి వెంకటరమణ జినిగి కిషోర్ ఆకుల విజయ్ కొయ్యలగూడెం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బన్నీ ఫంక్షన్లో పాల్గొన్నారు కొయ్యలగూడెం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూలపల్లి కాంతారావు కొయ్యలగూడెం టౌన్ ప్రెసిడెంట్ నూకల రాము కొయ్యలగూడెం టౌన్ వైస్ ప్రెసిడెంట్ పూలపల్లి రవికుమార్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యప్ప చిడిపి వెంకటరమణ జినిగి కిషోర్ ఆకుల విజయ్ కొయ్యలగూడెం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బన్నీ ఫంక్షన్లో పాల్గొన్నారు.

## ఈ -పంట సూపర్ వైజర్ చెక్ రికార్డులు పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి.



ఏలూరు జిల్లా, పెదవేగి, మార్చి 5 ఈ-పంటకు సంబంధించి సూపర్ వైజర్ చెక్ రికార్డులను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ... పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామం వరిపంట పొలాల్లో బుధవారం ఈ- పంట సూపర్ వైజర్ చెక్ రికార్డులను క్షేత్రస్థాయిలోకి వెళ్ళి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ-పంట సూపర్ వైజర్ చెక్ రికార్డులు పారదర్శకంగా ఉంటే ప్రభుత్వ పరంగా రావలసిన రాయితీలు, పకృతి వైపరీత్యాలు సమయంలో వివిధ రకాలు ఇన్సూరెన్స్ పథకాలు ద్వారా ఆయా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతు సంబంధించిన ప్రతి ఎకరాను పంట వివరాలు నమోదు ప్రక్రియలో పారదర్శకత మరియు ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయాను కూలంగా డేటాను నమోదు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని, ఏలాంటి లోపాలు ఉన్నను వెంటనే రైతులు సమక్షంలో సరిదిద్దాలని ఆదేశించారు. రైతులు సాగు చేసిన పంట రకం, విస్తీర్ణం, సాగు నీటి వనరులు, ఆయా పొలం కు సంబంధించిన రైతా ? కాదా, తదితర వివరాలను యాప్‌లో నమోదు చేసిన డేటాతో సరిపోల్చాలని ఆదేశించారు. రైతులకు ప్రయోజనాలకు ఈ-పంట నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ, పంట భీమా, వివిధ రకాలు రుణాలు, మరియు పంట నష్టపరిహారం వంటి ప్రభుత్వ ఫలాలను పొందాలంటే ఈ నమోదు తప్పనిసరి అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన వివరాలను ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నమోదు ప్రక్రియలో జాప్యం వహించకూడదని అధికారులకు ఆదేశించారు. బోర్‌వెల్ ఆధారిత సాగు ప్రాంతాల్లో నీటి వనరులను సంరక్షించడానికి ఆరుతడి పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక లాభదాయకత కలిగిన పంటలుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాక మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం, ఉత్పత్తి అంచనాలు మరియు ఎకరాకు దిగుబడి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో ఉత్పత్తి స్థితిగతులుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి షేక్ హబీభ్ భాష, సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, తహశీల్దారు యస్.డి బ్రమరాంబ, మండల వ్యవసాయ శాఖ అధికారి సి.హెచ్.శ్రీనివాస రావు, గ్రామ సర్పంచి గుంజ క్రీస్తుమణి, ఉప సర్పంచి చింతమనేని శివగోపాల్, నీటి సంఘం సభ్యులు గుండుబోయిన సత్యనారాయణ, రెవిన్యూ, వ్యవసాయ శాఖ, గ్రామ సచివాలయం సిబ్బంది, రైతులు, కౌలు రైతులు, రైతు నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## టీ నర్సాపురం లో దారుణం ధనలక్ష్మి చికెన్ సెంటర్ లో మేనల్లుడును శతకబాదిన వైనం



ఏలూరు జిల్లా, టీ నర్సాపురం, మార్చి 5 ( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )టి.నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామంలో ధనలక్ష్మి చికెన్ సెంటర్ లో ఆమె మేనల్లుడు ను ఆమె భర్త. విచారణ రహితంగా కొట్టాడు.ఈ ఘటనను ప్రజలు తీవ్రంగా ఖండిస్తు బాధితుడికి న్యాయం చేయాలని కోరుకుంటున్నారు ఇంతక్రితమే కొట్టాడు చట్టం పని చట్టం చూసుకుంటుంది..

## జనసేన నాయకులతో జనసేన పార్టీ సభ్యత్వాలు గురించి సమావేశం







ఏలూరు జిల్లా, కైకలూరు, మార్చి 5 కైకలూరు నియోజకవర్గం. కైకలూరు లో ట్రావెల్స్ బంగ్లాలో జనసేన నాయకులతో జనసేన పార్టీ సభ్యత్వాల గురించి సమావేశంలో, ఏలూరు పార్లమెంట్ జనసేన పార్టీ పరిశీలకులు పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ , ఆంధ్రప్రదేశ్ లేబర్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లగోపుల చలపతి, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు మమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు , ముదినేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకటయ్య , కైకలూరు మండల వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ కొల్లి బాబి ఏ ఎన్. బాబు , నానాజీ , కడిమి శివ బాబు , దాసరి రమేష్ , తోట లక్ష్మీ , పుప్పాల సూర్య ప్రకాష్ నాలుగు మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే ఉపయోగించాలి,

నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలి.

– సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి వ:బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే ఉపయోగించాలని, నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ గారి మణుగూరు పర్యటన సందర్భంగా మణుగూరు లో కలెక్టర్ గారిని కలిసి ఈ విషయంపై మాట్లాడి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి టి పి ఎస్ నిర్మాణం కోసం నిర్వాసిత గ్రామాల ప్రజలు భూములు ఇచ్చి, దాని నుండి వెలువడే కాలుష్యాన్ని భరిస్తూ, రోగాల బారిన పడుతూ ఇబ్బంది పడుతుంటే, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించవలసిన బిటిపిఎస్, సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించకుండా, బయటి ప్రాంతాలకు తరలించడం వలన నిర్వాసిత గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి, బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు

## కష్టంతో కాదు ఇష్టంతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి

పదో తరగతి విద్యార్థులకు దిశనిర్దేశం చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్



మంథని, మార్చి ):కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని, జీవితంలో ఏదైనా సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించేలా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నాయని, గురువులు బోధించినటువంటి విద్యను ఒక క్రమ పద్ధతిలో నేర్చుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని ధార్మిక యూత్ అసోసియేషన్ మాదిరి సేవా కార్యక్రమాలు చేపట్టేలా ఎదగాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏల్పుల వేణు, బాలికలు ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం భరత్ రెడ్డి, ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సాయి విశాల్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, సభ్యులు రిత్విక్, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, గౌస్ ఖాన్, మనోజ్, ఓం ప్రకాష్, పవన్, ఆదిత్య, సాయి కృష్ణ, అరుణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో జిల్లా కలెక్టర్ అంకిత్ సుడిగాలి పర్యటన ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చి 05 విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట నాణ్యమైన భోజనం అందించడం అందరి బాధ్యత విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించము : జిల్లా కలెక్టర్ అంకిత్. జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం మణుగూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, మందుల సరఫరా విధానం, ఔట్‌పేషంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల వివరాలు తెలుసుకొని ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# ముంచుకొస్తున్న వంట గ్యాస్ గండం. 32 కోట్ల కుటుంబాలపై ప్రభావం

### పశ్చిమాసియా సంక్షోభం ఎఫెక్ట్



భద్రాద్రి కొత్తగూడెంమార్చి జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చి 05 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటింట్లో మంట పుట్టించనున్నాయి. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వంటగ్యాస్ (ఎల్పిజి) సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 32 కోట్ల మంది ఎల్పిజి వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనుందని స్పష్టమవుతోంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఎల్పిజి కొనుగోలుదారు అయిన భారత్, తన అవసరాల కోసం 90 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో అత్యధిక భాగం హార్ముజ్ జలసంధి గుండానే రావాల్సి ఉండటంతో, ప్రస్తుతం అక్కడ రవాణా నిలిచిపోవడం భారత ఇంధన భద్రతకు పెను సవాలుగా మారిందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో కేవలం 30 రోజులకు సరిపడా గ్యాస్ నిల్వలు మాత్రమే ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. ఒకవేళ యుద్ధం కారణంగా సరఫరా చెయిన్ పునరుద్ధరణకు సమయం పడితే, వచ్చే నెల నుండే గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రమై కోట్లాది ఇళ్లలో పొయ్యి వెలగని పరిస్థితి ఏర్పడవచ్చన్నారు. అమెరికా నుండి అత్యవసరంగా దిగుమతి చేసుకోవాలని భావించిన అక్కడి నుండి సరుకు చేరడానికి కనీసం 25 రోజులకు పైగా సమయం పడుతుంది. ఇది గల్ఫ్ దేశాల నుండి పట్టే ఒక వారం సమయం కంటే మూడు రెట్లు ఎక్కువ కావడమే కాకుండా, రవాణా ఖర్చులు కూడా విపరీతంగా పెరగనున్నాయి.

### చమురు పరిస్థితి అంతంతే..

గ్యాస్‌తో పాటు చమురు లభ్యత పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. ప్రస్తుతం భారత్ వద్ద సుమారు 100 మిలియన్ బ్యారెళ్ల ముడిచమురు నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఇవి స్టోరేజ్ ట్యాంకులు, భూగర్భ రిజర్వుల్లో, ఇండియాకు విదేశాల నుంచి వస్తున్న చమురు నౌకల్లో ఉన్నాయి. ఇవి కేవలం 40-45 రోజుల అవసరాలకు మాత్రమే సరిపోతాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం వాడే చమురులో దాదాపు 88 శాతాన్ని దిగుమతి చేసుకుంటోంది. పెట్రోల్, డీజిల్ తయారీకి అవసరమైన ముడి చమురులో 50 శాతానికిపైగా పశ్చిమాసియా దేశాల నుంచి వస్తుంది.

### పారిశ్రామిక రంగం బెంబేలు ..

పారిశ్రామిక అవసరాలకు వాడే ఎల్ఎన్‌జి సరఫరాలో ఇప్పటికే 50 శాతం వరకు కోత విధించినట్లు పెట్రోనెట్ ఎల్ఎన్‌జి ప్రకటించడం పారిశ్రామిక రంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ముడి చమురు నిల్వలు దాదాపు 8 వారాల వరకు ఉన్నప్పటికీ, సరఫరా పూర్తిగా నిలిచిపోతే ఇంధన రేషనింగ్ చేయాల్సిన గడ్డు పరిస్థితి తలెత్తవచ్చని ఆ వర్గాలు బెంబేలెత్తుతున్నాయి.

ఇది రవాణా వ్యవస్థపై ప్రభావం చూపి, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటేలా చేసి ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే భారత ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## వివాహ వేడుకకు హాజరైన
## అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చి 05 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కాలువబజార్ లో జగ్గారం ఉప సర్పంచ్ లంకెల రమేష్ మేనల్లుడు నీలారపు సాయికుమార్బిర్భూన్సీ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించిన...అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మాజీ జెడ్పిటీసీ సుదిరెడ్డి సులక్షణ గోపిరెడ్డి,నియోజకవర్గ ఎస్ సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,చుంచు రామూర్తి,చిలక వెంకటరమయ్య,భూక్యా చందు లాల్,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దాల రామకృష్ణ,ఆనందాపురం సర్పంచ్ ముర్రం సమయ్య,శివారపు డాక్టర్ బాబు,కోడి వెంకన్న,మహేష్,తదితర నాయకులు పాల్గొన్నారు..

## మణుగూరు ఓసీ విస్తరణలో భూనిర్వాసితుల
## పేర్ల దుర్వినియోగం: కోటి రూపాయల వసూళ్ల ఆరోపణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చి 05 సింగరేణి సంస్థ మణుగూరు ఓపెన్ కాస్ట్ (ఓసీ) విస్తరణ నేపథ్యంలో, భూసేకరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. అసలు భూ యజమానుల కంటే 'కొసలోళ్ళ' పేర్లను ఎక్కువగా నమోదు చేసి, వారి ద్వారా అధిక మొత్తంలో పరిహారం పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. సింగరేణి సంస్థ తన బొగ్గు ఉత్పత్తిని పెంచుకునేందుకు మణుగూరు ఓసీని విస్తరించాలని నిర్ణయించింది. ఈ విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా, గతంలో ఓసీ ఏర్పాటు సమయంలో పరిహారం విషయంలో చక్రం తిప్పిన ఒక వ్యక్తి, ఇప్పుడు కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారని సమాచారం. ఆ వ్యక్తి, పాత బాండ్లను అధిక ధరకు కొనుగోలు చేసి, వాటిని కొత్తగా నమోదు చేయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. 'అంతా నేను చూసుకుంటాను' అని చెప్పి, కొసలోళ్ళ నుంచి ఒక్కొక్కరి నుంచి లక్ష రూపాయల చొప్పున ఇప్పటికే సుమారు కోటి రూపాయలు వసూలు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ అక్రమాల వల్ల సింగరేణి సంస్థకు ఊహించిన దానికంటే మూడు రెట్లు ఎక్కువ నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుందని, తద్వారా సంస్థకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ వ్యవహారంపై రెవిన్యూ అధికారులకు సమాచారం ఉందా లేదా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత కొరవడిందని, అర్హులైన వారికి న్యాయం జరగడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందేలా చూడటం, ప్రభుత్వ సంస్థలకు ఆర్థిక నష్టం కలగకుండా నివారించడం అధికారుల బాధ్యత. ఈ విషయంలో రెవిన్యూ, సింగరేణి అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది.

## అంగన్వాడీ కేంద్రాలను అకస్మాత్తుగా తనిఖీ
## వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి .



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:వికారాబాద్ లో గురువారము దుద్యాల మండలం ఒకటి మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలు ఎంత మంది ఉన్నారు,శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిస్థితి పై దృష్టి సా రించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయం అయినందున పిల్లల తో పాటు కలెక్టర్ భోజనం చేశారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి,శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, సూపర్వసర్ జయశ్రీ, నిర్మల,అంగన్వాడి టిచర్ లు , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కల్కి భగవాన్ జన్మదిన వేడుకలకు ఆహ్వానం




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 05(లోకల్ గైడ్ న్యూస్):శ్రీ కల్కి భగవాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మార్చి ఏడవ తారీఖున శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని శ్రీ కల్కి సేవా సమితి సభ్యులు జొన్నల రాజు తెలిపారు. గురువారం రోజున ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జొన్నల రాజు మాట్లాడుతూ శ్రీ కల్కి భగవాన్ దివ్య జన్మదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, లోక కల్యాణార్థం, మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలు, ముక్తి చైతన్యం సిద్ధించాలని సంకల్పిస్తూ "శ్రీ కల్కి భగవాన్ సహస్ర కలశ సంపూర్ణ క్షీర పాదుకాభిషేకము" అనే అద్భుత ఆధ్యాత్మిక క్రతువును నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం మార్చి ఏడవ తారీఖు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి శ్రీ భగవాన్ శిష్యులైన శ్రీ త్విష దాసాజీ పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ దివ్య క్రతువును దర్శించి, భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ కల్కి సేవా సమితి సభ్యులు జొన్నల సోమశ్చర్, గోల్డ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ ఐ నీ
## సన్మానించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.




జడ్చర్ల మార్చ్ 5 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రాజశేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన రాజపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, శాంతి భద్రత విషయంలో గ్రామ సర్పంచ్ లకు మరియు ప్రజలకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మీనా శేఖర్ గౌడ్, గాయత్రి మల్లేష్ గౌడ్, బంగారి సంతోషా వెంకటేష్, హాథిరాం నాయక్, ఆంజనేయులు, నరసింహులు, లింగం, గణేష్,మల్లేష్,శ్రీను నాయక్,రమేష్ నాయక్,శేఖర్,మరియు నర్సింలు తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రాథమిక
## చదవు నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలి...

**మెట్ పల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్...**

జగిత్యాల జిల్లా మెట్ పెల్లి లోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల చదువుతున్న తీరును స్వయంగా పరీక్షించి 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సరిగా చదవలేకపోవడం గమనించి ప్రధానోపాధ్యాయురాలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని పేర్కొంటూప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి సరైన విధంగా చదవడం నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోసారి పాఠశాల సదర్శించే లోపు పరిస్థితి మెరుగుపడకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది అని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేసి బోధనలో నాణ్యతను పెంచాలని, ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, మరియు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్..

జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్ వంటి సామగ్రి ధరలు మరియు వాటి నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ అధికారి పీడీ ప్రసాద్, మెట్పల్లి ఎంపీడీవో మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో పలు సమస్యలను
## ప్రస్తావించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్

రైతుల సమస్యలపై కూటమి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండలిలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు మండలిలో కూటమి ప్రభుత్వాన్ని పూలు ప్రశ్నలను ప్రశ్నిస్తూ రైతులకు ఇవ్వవలసిన ఇన్ ఫుట్ సబ్సిడీ, భీమా పై ,మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు.రాష్ట్రంలో కూటమి పాలనలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు.గతంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో "ఈ క్రాఫ్" ద్వారా పంట వివరాలను నమోదు చేసి రైతులు చెల్లించవలసిన భీమా ప్రీమియం కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.చంద్రబాబు పాలన వచ్చాక రైతులు చెల్లించవలసిన భీమా ప్రీమియం చెల్లించకపోవడంతో ఆ విషయం రైతులకు తెలియక వారు కూడా చెల్లించకపోవడంతో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే పరిహారం అందక రైతులు పీక లోతు కష్టాల్లో ఉన్నారు.ఎందుకు రైతులను మోసం చేస్తున్నారు.రైతుల కన్నీరు ఈ రాష్ట్రానికి మంచిది కాదు అంటూ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రశ్నించారు.రాష్ట్రంలో 6 లక్షల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చామని శాసనసభలో సీఎం చంద్రబాబు మండలిలో 5 లక్షల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి అన్నారు.అసలు చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చామని చెప్తున్న 5 లక్షల ఉద్యోగాల లెక్క చెప్పాలని..ఏ డిపార్ట్మెంట్ లో ఎంతమందికి ఉద్యోగం ఇచ్చారు..ఎవరికి ఎంత శాలరీ ఇస్తున్నారు.. అని ప్రభుత్వం లిఖితపూర్వక సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం 8.2% శాతం నిరుద్యోగం ఉందని కేంద్రం చెప్పింది.చంద్రబాబు హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు, నెలకు 3 వేల నిరుద్యోగ భృతి హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ఎంపీ కేశినేని శివనాద్
## పార్లమెంటును లూటీ చేస్తున్నారు

**వైసిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ మద్దుకూరి సాయిబాబు**

ఎంపీ శివనాద్ పని తీరుపై వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ మద్దుకూరి సాయిబాబు ఫైర్ అయ్యారు. గురువారం నాడు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గతంలో విజయవాడ నుండి పార్లమెంటుకు ఎన్నికైన అనేకమంది ఎంపీలను చూశాము లగడపాటి రాజగోపాల్ పర్వతనేని ఉపేంద్ర గద్దె రామ్మోహన్ కేశినేని నానిని చూసాం వీరు విజయవాడ పార్లమెంటు పరిధిలో నియోజకవర్గాలన్నీ ఎంతో అభివృద్ధి చేశారు .ఎంపీ నాని టాటా ట్రస్ట్ ద్వారా అనేకమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందేలా చేశారు కనకదుర్గమ్మ దేవాలయం వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం నందిగామ బైపాస్ నిర్మాణం రావడంలో కీలకపాత్ర వహించారుగతంలో పనిచేసిన ఎంపీలు అందరూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడ్డారు.ప్రస్తుతం ఉన్న విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని లూటీ చేస్తున్నారు.మీ శాసనసభ్యులు ఎం అంటే మట్టి పి అంటే పేకాటగా మార్చారని చెబుతున్నారు.సాక్షాత్తు తెదేపా తిరువూరు ఎమ్మెల్యే ఆధారాలతో ఎంపీపై చంద్రబాబు నాయుడుకు లోకేష్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు అవినీతి చేసేవారికి వత్తాసు పలుకుతున్నారు.గతంలో ఎంపీలు అందరూ హుందాగా పనిచేశారు.ప్రస్తుత ఎంపీ విజయవాడ ను ఏ విధంగా దోచుకోవాలో చూస్తున్నాడు.నెమలి వేణుగోపాల స్వామి కళ్యాణ సమయంలో పట్టు వస్త్రాల సమర్పించడానికి ఎంపీ ఎమ్మెల్యే బాహాబాయికి దిగారు అయినా కానీ అధిష్టానం చంద్రబాబు నాయుడు సనాతనవాది పవన్ కళ్యాణ్ స్పందించలేదు.వేణుగోపాల స్వామి దేవాలయంలో ఇటువంటి సంఘటనలు జరిగితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.గతంలో ఇప్పటి తిరువూరు ఎమ్మెల్యే కొలికలపూడి అమరావతి కోసం పాదయాత్ర చేశారు ధర్నాలు చేశారు మరి ఇప్పుడు ఎంపీ అతని వర్గీయులు వర్గీయులు అవినీతి చేస్తున్నారని మట్టి తరలిస్తున్నారని పేకాట ఆడుతున్నారని వాట్సప్ స్టేటస్ పెట్టి చేతులు దులుపుకుంటున్నారు.ఎందుకు ధర్నాలు ఆందోళనలు చేయడం లేదు.తిరువూరు ఎమ్మెల్యే కొలికలపూడి అనేకసార్లు ఎంపీపై అధిష్టానానికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు మరి మీరు ప్రజాక్షేత్రంలో ఎందుకు పోరాటం చేయడం లేదు.విజయవాడ పరిధిలో ఇసుక మట్టి ప్రభుత్వ భూములను దోచుకునే పనిలో ఉన్నారు తప్ప పార్లమెంటు పరిధిలో నియోజకవర్గాలను అభివృద్ధి చేయడం లేదు రానున్న రోజుల్లో ప్రజలే మీకు ఓటు రూపంలో బుద్ధి చెబుతారు అన్నారు.

## బీసీ వెల్ఫేర్ పాఠశాలను
## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

మెట్పల్లి పట్టణంలోని బీసీ వెల్ఫేర్ పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ గదులు, వంటగది, భోజనశాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదని పేర్కొన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలలో ఎలాంటి లోపాలు ఉండకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజకుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, మరియు సంబంధిత అధికారులు ఉన్నారు.

## చింతపూడి కోటమ్మ కుటుంబానికి
## మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్ధిక సహాయం

మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున కోట శ్యామసుందరపురంలో మృతి చెందిన చింతపూడి కోటమ్మ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ 2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి సర్వోత్తమరెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్ బాబు తూపిలి రాధాక్రిష్ణారెడ్డి ,మర్రి అనీల్, తిరువీధుల నాగార్జున,నందం మోహన్, బండారు క్రిష్ణయ్య, ముసునూరు మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని
## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

మెట్పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పన్నుల వసూళ్ల ప్రక్రియపై ఆయన సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను మరియు ఇతర పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సమయానికి అందేలా పన్నుల

## కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై
## హైదరాబాద్ పోలీసుల దాడి...

2026 మార్చి 5 గురువారం హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాసబ్ ట్యాంక్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన. దాడిలో బంజారాహిల్స్లో ఫ్రైడ్ డెయిరీ పేరుతో నడుస్తున్న కల్తీ నెయ్యి తయారీ కేంద్రాన్ని బట్టబయలు చేశారు. యజమాని మొహమ్మద్ జునైద్ హుస్సేన్ను అరెస్ట్ చేసి సుమారు రూ 18.26 లక్షల విలువైన కల్తీ నెయ్యి తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం తక్కువ నాణ్యత గల పామ్ ఆయిల్ వనస్పతి ఇతర పదార్థాలను ఆవు గేదె మీగడలో కలిపి నకిలీ నెయ్యి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నెయ్యిని అసలైనదిగా చెప్పి ప్రజలకు హోటళ్లకు శుభకార్యాల నిర్వాహకులకువిక్రయిస్తున్నట్లువెల్లడించారు.ఈ ఘటనపై మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 318(4), 274, 275 కింద కేసు నమోదు చేశారు. ఈ దాడి అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగింది.

## ప్రతి ఇంటింటికి వెళ్లి
## పన్ను వసూలు చేసి ఆన్లైన్ రసీదు ఇవ్వాలి...

ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు

పోలవరం మండలంలో ఇంటి పన్నుల వసూళ్లు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు అన్నారు. మండలంలోని బాపూజీ కాలని, కృష్ణారావు పేట ఆయా గ్రామాలలో ఇంటిపన్ను వసూళ్లను ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇంటిపన్ను వసూళ్లలో అశ్రద్ధ వహించకుండా ఈనెలలో ఆయా గ్రామాల్లో వంద శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శిలకు మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి పన్ను వసూలు చేసి ఆన్లైన్ రసీదులు ఇవ్వాలని ఆయన అన్నారు. అలాగే సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు పలువురు నివాసాల యజమానులను ప్రత్యక్షంగా కలుస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రత్నబాబు, శ్రీలక్ష్మి, సునీల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి త్రాగునీరు
## అందించడమే లక్ష్యం... సర్పంచ్ పాడుం పుష్ప

పోలవరం మండలంలోని యడ్లగూడెం గ్రామంలో ఇంటింటికీ త్రాగునీరు అందించడం లక్ష్యమని, సుమారు 6 వేల లీటర్ల సామర్థ్యంతో గల వాటర్ ట్యాంక్ను సర్పంచ్ పాడుం పుష్ప, ఉప సర్పంచ్ కొరశిక. శ్రీను, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ గురువారం కొబ్బ రికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి త్రాగునీరు అందించడమే లక్ష్యమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం టీడీపీ మండల అధ్యక్షులు మంగిన. వెంకటరమణ, ఉప సర్పంచ్ కొరశిక. శ్రీను, పాడుం. శ్యాం కుమార్,ఎస్. నాగు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంక్ ను శుభ్రం చేయించిన...
## కొత్త పట్టిసీమ సర్పంచ్ విజయదుర్గ

పోలవరం, మార్చి 5 (భారత్ రిపోర్టర్)పోలవరం మండలంని కొత్త పట్టిసీమ గ్రామంలో మంచినీరు ట్యాంక్ ను సర్పంచ్ మైగపుల విజయ దుర్గ గురువారం దగ్గరుండి శుభ్రం చేయించారు. ట్యాంక్ లోని గోడలకు పేరుకుపోయిన నాచును తొలగించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ట్యాంక్ లోపల మట్టి, చిన్న చిన్నరాళ్ళను తీసివేయాలని ఆమె అన్నారు. అనంతరం ట్యాంక్ లోపల మంచినీటితో పరిశుభ్రంగా కడిగించారు. అదేవిధంగా బ్లీచింగ్ పౌడర్ వేసి ట్యాంక్ ను శుభ్రం చేయించమని పంచాయతీ సర్పంచ్ విజయదుర్గ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెదరాయిగూడెం లో
## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

కుకునూరు మండలంలో ఉన్న పెదరాయిగూడెం లో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు పోలవరం డిఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గురువారం కుకునూరు సిఐ కుకునూరు ఎస్సై పెదరాయి గూడెం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఏలూరు ఆశ్రశీ హాస్పిటల్ నుండి వివిధ విభాగాలకు చెందిన నైపుణ్యత కలిగిన డాక్టర్లు మండలంలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించినారు. ముఖ్యంగా కంటి పరీక్ష, కీళ్లవ్యాధులు, కిడ్నీ పరీక్ష షుగరు, బీపీ, హృదయ సంబంధిత వివిధ రకాలైన వ్యాధులకు చికిత్స చేసినారు. పెదరావి గూడెం అలాగే చుట్టుపక్కల ఉన్న ఏజెన్సీ గిరిజన గ్రామాల ప్రజలు సుమారు 500 మంది ఈ ఉచిత మేఘా వైద్య శిబిరానికి హాజరయ్యి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటు

ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం లో బాగంగా వెలేరుపాడు మండలంలోని కోయిదా పంచాయతీ లోని మోదె ల గ్రామంలో 5 కె డబల్యూ సోలార్ ఆఫ్ గ్రిడ్ ఏర్పాటుచేసి అక్కడ ఉన్న ఆదివాసిలకు వారు విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ సోలార్ గ్రిడ్ ను పరిశీలించడానికి న్యూ ఢిల్లీ నుండి పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ తరుపున సైంటిస్ట్ పి. వి. తరుణ్ సాకేత్ గురువారం నాడు మోదెల గ్రామంలోని సోలార్ ప్లాంట్ ను తనిఖీ చేసి అక్కడి గ్రామస్తులతో మాట్లాడారు. వారు విద్యుత్ సౌకర్యం కల్పించినందుకు ఆనందం తో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. శ్రీనివాసరావు , జంగారెడ్డిగూడెం ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిర్ అహ్మద్ ఖాన్ , జిలుగు మిల్లీ ఆపరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కట్టా. రమేష్ , జె ఈ కన్న బాబు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా..
## బయ్యారం పోలీస్ స్టేషన్ బాధితుడి వద్దకే వెళ్లి నమోదు..

2026 మార్చి 5 గురువారం ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి. సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యత అని మరోసారి నిరూపించారు.పోలీస్ స్టేషన్కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.గురువారం మధ్యాహ్నం సుమారు 1:45 గంటల సమయంలో బయ్యారం గ్రామానికి చెందిన. రాయల సతీష్ అనే వ్యక్తి గాయపడిన కారణంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బయ్యారం ఎస్ఐ తిరుపతి సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి బాధితుడిని పరామర్శించి అతని నుండి ఫిర్యాదును స్వీకరించారు.బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్ సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి ఈ కేసును బి న్ స్ చట్టంలోని నమోదు చేశారు.పోలీస్ స్టేషన్కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని పోలీసులు ప్రజల భద్రత కోసం మహబూబాబాద్ జిల్లా పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు.ఈ సంఘటన పోలీసులు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నారో ప్రజల సమస్యలను ఎంత బాధ్యతగా తీసుకుంటారో చూపించే మంచి ఉదాహరణగా నిలిచింది.


## రూ.,300 కే జనసేన సభ్యత్వం నమోదు..
## జనసేన మహిళా నాయకురాలుసిగిలి సీత

జనసేన సభ్యత్వ నమోదు కు తమ వంతు సహాయంగా పోలవరం జనసేన మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, మండల ఉపాధ్యక్షులు తే లగంశెట్టి రాంప్రసాద్ సూచనలతోఒక్కో సభ్యత్వం పై వంద రూపాయలు తగ్గించి సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందని తమ దగ్గర సభ్యత్వం నమోదు చేయించుకునే వందమంది వరకు ఈ వెసులుబాటును కల్పించడం జరుగుతుందని జనసేన మహిళా నాయకురాలు సిగిలి సీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సభ్యత్వం నమోదుకు జనసేన పార్టీ అధిష్టానం 500 రూపాయలు గా నిర్ణయించడం జరిగిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం సభ్యత్వం నమోదు చేయించుకునే వారికి 100 రూపాయలు తగ్గించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తమ వంతుగా తమ దగ్గర సభ్యత్వం నమోదు చేయించుకునే వారికి అదనంగా మరో వంద రూపాయలు తగ్గించి 300 రూపాయలకు జనసేన సభ్యత్వం నమోదు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జనసేన సభ్యత్వం నమోదు చేయించుకున్న వారికి ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే 5 లక్షల బీమా వర్తిస్తుందని,ప్రమాదవశాత్తూ రెండు కళ్ళు లేదా చేతులు లేదా కాళ్ళు కోల్పోయినా, లేదా ఒక కన్నుతో పాటు ఒక చేయి లేదా కాలు కోల్పోయిన పరిస్థితుల్లో 5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు.ప్రమాదవశాత్తూ ఒక కన్ను లేదా ఒక చెయ్యి లేదా ఒక కాలు కోల్పోయినట్లయితే 2.5 లక్షల వరకు బీమా వర్తిస్తుందన్నారు.ప్రమాదవశాత్తూ పూర్తి వైకల్యం కలిగిన పక్షంలో 5 లక్షల ప్రమాద బీమా అందించబడుతుందన్నారు. ఏ పార్టీలోను లేనివిధంగా పార్టీ అధిష్టానం జనసేన పార్టీ కార్యకర్తలకు భవిష్యత్తుకు బీమా భరోసా కల్పించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభం

కుకునూరు మండలంలో గురువారం స్వచ్ఛ రథం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మండలానికి స్వచ్ఛ రథం ఒకటి ఏర్పాటు చేశారు. ఈ స్వచ్ఛ రథాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలి అనే

## ప్రజల వద్దకే పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం..



(రామాయంపేట మార్చి 5 మెదక్ జిల్లా)ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" అమలుపై అధికారులు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అధికారులకు అవగాహన కల్పించారు. రామాయంపేట తహసిల్దార్ కార్యాలయంలో గురువారం మండల, గ్రామ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ రజనీ కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 99 రోజుల ప్రణాళికను మండలంలోని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు సకాలంలో చేరేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారాలు చూపే విధంగా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలతో పాటు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కూడా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు దగ్గరగా ఉండే పాలన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తేనే ఈ లక్ష్యం నెరవేరుతుందని చెప్పారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రజనీ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలన్నా కలెక్టర్

**జనగణన,ఎస్.ఐ.ఆర్ కార్యక్రమ అమలుపై శ్రద్ధ పెట్టాలి**

**రెవెన్యూ శాఖ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 05:గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం 99 రోజుల కార్యాచరణ రెవెన్యూ శాఖలో అమలు చేయాలని, రెవెన్యూ శాఖలో ఎక్కడ కూడా పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని, మార్చి 6 నుంచి వచ్చే దరఖాస్తులు మరో 15 రోజుల లోగా డిస్పోస్ కావాలని అన్నారు. డిజిటల్ పద్ధతిలో జనగణన కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్, మే నెలలో హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం నిబంధనల ప్రకారం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని,ఓటర్ జాబితా సంబంధించి



ఎస్.ఐ.ఆర్ అమలు ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన ప్రిపరేటరీ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, తహసిల్దార్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ ప్రధాన రహదారి ట్రాఫిక్ అంతరాయం.


**ప్రతిరోజు ఏదో ఒకచోట వాహనాల ఢీ చెదురు మధురు ఘటనలు.**





)తూప్రాన్, మార్చి 5 తూప్రాన్ ప్రధాన రహదారి పై ప్రతి రోజు ట్రాఫిక్ వలన గొడవలు జరగడం ఆనవాయితీగా మారింది. తూప్రాన్ మున్సిపల్ ప్రధాన పట్టణం కావడంతో హైదరాబాద్ నుండి నిజాంబాద్ వరకు ఆర్టీసీ బస్సులు వివిధ వాహనాలు అధిక మొత్తంలో వెళుతూ ఉండడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో తూప్రాన్ ప్రధాన రహదారి పూర్తిగా ట్రాఫిక్ తో స్తంభించడం జరుగుతుంది. ముఖ్యంగా జాతీయ రహదారి ఇరువైపులా 50 ఫీట్లు ఉండగా కొందరు వ్యాపారస్తులు ప్రధాన రహదారిని అక్రమంగా కబ్జా చేసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. గతంలో పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అప్పటి మందమే చర్యలు తీసుకొని వదిలేయడం జరిగింది. ప్రతిరోజు ఏదో ఒక చోట ప్రమాదాలు చోటు చేసుకోవడం వాహనాలు ఢీకొట్టుకోవడం లాంటివి జరిగి గొడవకు దిగుతున్నా బాధితులు ఈ నేపథ్యంలో రహదారి పూర్తిగా రద్దీ ఏర్పడుతూ బాటసార్లకు వాహన దారులకు ప్రయాణికులకు తీరని అంతరాయం ఏర్పడడం జరుగుతుంది. ఇది ఇలా కొనసాగితే రానున్న రోజుల్లో తీరని నష్టం వాటిల్లి ప్రమాదాలకు నిలయంగా మారడం జరుగుతుంది. ఇకనైనా మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికార యంత్రాంగం తక్షణమే ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు చేపట్టాలి. అక్రమంగా రహదారిని కబ్జా చేసిన వారిని నియంత్రించాలి.

## క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం



ఎద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 5:ఈరోజు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో క్లినిక్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ యొక్క సమావేశం చైర్ పర్సన్గా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రైవేట్ ఆస్పత్రులను క్రమంగా తనిఖీ చేయాలని అన్నారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 ను పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైర్ ఎక్స్టెన్షర్ ల గ్యాస్ వ్యాలిడిటీ పూర్తి అయినచో మళ్లీ గ్యాస్ ఫిల్లింగ్ చేసుకునేలా ఆదేశించాలని అన్నారు. ఈ సమావేశంలో 11 ఫెసిలిటీస్ మరియు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ఎ సి పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ ప్రణీత్ పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల కోసం నది పరివాహక ప్రాంతాన్ని సందర్శించిన రామగుండం మేయర్



/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 5 :వచ్చే సంవత్సరం జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకొని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు ఘాట్ ల నిర్మాణం , భక్తుల సౌకర్యార్థం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డి పి ఆర్ తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు. మునిసిపల్ , నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , కార్పొరేటర్లు , కన్సల్టన్సీ సంస్థ ప్రతినిధులతో కలసి ఆయన గోదావరి ఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు , సింగరేణి ఇన్ టేక్ వెల్ , గోలివాడ , జనగామ తదితర చోట్ల గోదావరి నదీ తీరాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే పుష్కరాల సంధర్భంగా పుష్కర స్నానానికి రామగుండం కు రాష్ట్రశీ నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎం ఎల్ ఎ ఆదేశించారని అన్నారు. ఈ మేరకు డి పి ఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరి నదీ తీర ప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు. ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎం ఎల్ ఎ ఆద్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ సూపరింటెశీడింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి ఇ ఇ లు షాభాజ్ , జమీల్ , చంద్రమౌళి , టి పి ఎస్ నవీ

## ముస్లింలకు ఇఫ్తార్ విందు...



దేవరకద్ర, మార్చి 05 పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కౌకుంట్ల మండల కేంద్రంలోని జామియా మసీదులో గురువారం సాయంత్రం బ్యాంకు శ్రీనివాసులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాసం దీక్షలో ఉన్న ముస్లింలు ప్రార్థన ముగించుకున్న అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ లో పాల్గొని సోదరాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మతాల ప్రజలు ఐక్యతతో పండుగలను జరుపుకోవాలని వారు అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు బ్యాంక్ శ్రీనివాసులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు షబ్బీర్ అలీ, ఒలియుద్దీన్, అమీర్ జానీ, ఎండి రఫీ, కరీం పాషా, నజీర్, ఎండి ఇంతియాజ్, రియాజ్, రహమాన్ మరియు ముస్లిం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు వారపు సంతలో మౌలిక వసతుల కరువు..

**తక్షణమే షెడ్లు నిర్మించి, తాగునీటి సౌకర్యం కల్పించాలి - మహిళా వ్యాపారుల ఆవేదన**



వాజేడు మార్చి 05 పేరూరు గ్రామ సంత ప్రస్తుతం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ప్రతి గురువారం (వారానికోసారి ) జరిగే సంతకు వేల సంఖ్యలో ప్రజలు, 50 నుండి 60 సంఖ్యలో వ్యాపారులు వస్తుంటారు. అయితే, ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంతో



దుకాణదారులు "లబోదిబో" మంటున్నారు. ఎండ తీవ్రతకు గానీ, అకాల వర్షాలకు గానీ రక్షణ కల్పించే షెడ్లు ఇక్కడ లేవు. దీంతో వ్యాపారులు చెట్ల కింద, రోడ్ల పక్కనే సామాన్లు పరుచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది, వేసవి కాలం వస్తుండటంతో తాగునీటి సౌకర్యం లేక అటు వ్యాపారులు, ఇటు కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వారపు సంత వ్యాపారుల ఆవేదన"మేము ప్రతి వారం పన్ను కడుతున్నాం, కానీ మాకు కనీసం కూర్చోవడానికి నీడ గానీ, తాగడానికి నీరు గానీ కల్పించడం లేదు. వర్షం వస్తే మా సరుకంతా తడిసిపోయి భారీ నష్టం వాటిల్లుతోంది,సంత ద్వారా పంచాయితీకి మంచి ఆదాయం సమకూరుతున్నప్పటికీ, ఆ నిధులను సంత అభివృద్ధికి వెచ్చించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా వ్యాపారులకు కనీసం మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం గమనార్హం

### వాజేడు ఎంపీడీవో శ్రీకాంత్ కు భారత్ రిపోర్టర్ వివరించగా....

పేరూరు సంతలోని నీటి సౌకర్యం కల్పించమని సెక్రెటరీ ఆదేశాలు జారీ చేస్తూ...వ్యాపారస్తులుకు, కొనుగోలుదారులకి తాగునీటికి ఇబ్బంది లేకుండా ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని నీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు

## ప్రజల సౌకర్యార్థమే రోడ్ల నిర్మాణం.. వి.ఆర్.కే.పురం సర్పంచ్ డి. రమ్య

వాజేడు మార్చి 05:వెంకటాపురం మండలం వి ఆర్ కే పురం గ్రామ పంచాయతీ పరిధిలో



నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు గురువారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. స్థానిక సర్పంచ్ డి. రమ్య కొబ్బరికాయ కొట్టి ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం నిధుల నుండి సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. వి ఆర్ కే పురం గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు, తోట మల్లికార్జునరావు ఇంటి దగ్గర నుండి బొజ్జ లక్ష్మి ఇంటి వరకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూనెం రాజేశ్వరి, వార్డు సభ్యులు దర్ర రవి, బద్ది ప్రశాంత్, చెరుకూరి అజయ్ విబిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్, విబిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులువెంకటేశ్వర్లు, భార్గవ్, ఆంజనేయులు, భరత్, సుజాత తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## పాఠశాలల రూపురేఖలు మార్చడమే లక్ష్యం..

**వాజేడులో విద్యాశాఖ ప్రత్యేక డ్రైవ్**



వాజేడు మార్చి 05 వాజేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నాగారం) వేదికగా గురువారం పాఠశాలల పరిపాలన, నిర్వహణ సామర్థ్యంపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ,.....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాఠశాలల స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి, పాఠశాల రికార్డుల నిర్వహణ, సంస్థాగత పాలన మరియు భౌతిక వనరుల వినియోగంపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి, పాఠశాల ఆవరణలను పర్యావరణ హితంగా, పరిశుభ్రంగా ఉంచుకోవాలి. తరగతి గదులకు ఏవైనా చిన్నపాటి



మరమ్మత్తులు అవసరమైతే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు, పాఠశాలల్లో డిజిటల్ పరిపాలనను ప్రోత్సహించడం,పారదర్శకమైన విద్యా వ్యవస్థను అందించడంపై సోయం ఆనందరావు వివరించారు.

## నేడు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక... -కార్యక్రమానికి హాజరవుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి


దేవరకద్ర మార్చ్ 05 దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు



ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభోత్సవం చేస్తారు. దేవరకద్ర లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో జరిగే కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరుకావాలని మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి కోరారు.

## హోటల్ యాజమాన్య సంక్షేమ సంఘం ప్రతినిధులు శంకర్ కూతురు వివాహ వేడుకలకు హాజరై బిఆర్ఎస్ నాయకులు...

సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (2026 మార్చి 5 గురువారం నూతనవధూవరులను ఆశీర్వదించిన. సిద్దిపేట్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హుస్నాబాద్



నియోజకవర్గం. కోహెడ మండలం హోటల్ సంక్షేమ సంఘం ప్రతినిధులు. గాజుల సరోజినీ శంకర్ దంపతుల కూతురు చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి కనిష్క దివ్య వినయ్ తేజల వివాహ వేడుకలుకు విచ్చేసిన. లక్ష్మి గార్డెన్స్ అంగరంగ వైభవంగా జరిగనపెళ్లికి ఈకార్యక్రమానికి. భారత రాష్ట్ర సమితి పార్టీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు. కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ రమేష్ పీ సంపత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించుకోవాలి ---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



(మార్చి 5. మెదక్ జిల్లా ప్రతినిధి )మెదక్ జిల్లా గురువారం కలెక్టర్ కార్యాలయంలో పి ,యం సూర్యఘర్




ప్రచార వాహనాన్ని జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రధానమంత్రి సూర్య గార్ పథకం ద్వారా గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఈ వాహనం మెదక్ జిల్లాలోని వివిధ మండలాలు,గ్రామాలు పర్యటించి పథకం గురించి అవగాహన కల్పించి పథకం యొక్క ప్రయోజనాలను ఎలా పెంపొందించాలో మార్గనిర్దేశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ నంది అవార్డు గ్రహీత కనగండ్ల శ్రీనివాస్ సాయి క్రిష్ణ హాస్పిటల్ ఎండి ని సన్మానించినసామాజిక కార్యకర్త...




సంగారెడ్డి జిల్లా : 2026 మార్చి 5 గురువారంసిద్దిపేట జిల్లా కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు.హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన. ఉగాదిపురస్కారాలలో ఉచిత వైద్య శిబిరాలు మరియు పేద మధ్యతరగతి ప్రజల కి. అందుబాటులో విశిష్ట వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను గోల్డెన్ నంది అవార్డ్ ను. గ్రహీత హాస్పిటల్ మేనేజ్మెంట్ కనగండ్ల శ్రీనివాస్ ని గురువారం ప్రముఖ సామాజిక కార్యకర్త కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో. అభినందన కార్యక్రమం నిర్వహించగా ఇట్టి సమావేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. బందెల బాలకిషన్ మాజీ వార్డు సభ్యులు వేల్పుల వెంకట్ స్వామి మంద వంశీ కృష్ణలు హాజరై శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రాజు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కోహెడ పట్టణ అదేవిధంగా పరిసర ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు అదేవిధంగా. నాణ్యమైన వైద్య సేవలు అతి తక్కువ ఖర్చు తో అందిస్తున్నందుకు బెస్ట్ సోషల్ సర్వీస్ కేటగిరిలో ఈ అవార్డ్ శ్రీనివాస్ కీ రావటం ఆనందంగా ఉంది. అని భవిష్యత్ లో మండలంలో అనేక వైద్య సేవలు అందించి ఎన్నో అవార్డు లు పొందాలని రాజు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం...

**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర నియోజకవర్గంలోని( కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం రాజమూరీ బాలేశ్వరి, ఆంజనేయులు ఇందిరమ్మ గృహప్రవేశానికి దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి హాజరై,



ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. పేదల సొంతింటి కల నెరవేరిందని ఇప్పటివరకు సొంతిల్లు లేని వారు ఇప్పుడు గృహప్రవేశాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నదని కవిత అన్నారు. కార్యక్రమంలో కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్ , మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఆంజనేయులు, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.

మార్చి మెదక్ జిల్లా(మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమంమే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక

**జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.**

మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. , మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

# ఫైనల్‌గా మృణాల్ ఠాకూర్‌కు జత కుదిరింది



సినిమాలో ఎప్పుడైనా, ఏదైనా జరగవచ్చు. ఊహించని కాంబో సెట్ కావచ్చు. ఇందుకు తాజా ఉదాహరణ నటి మృణాల్ ఠాకూర్‌నే. తెలుగులో సీతారామం అనే ఒక్క చిత్రంతో దక్షిణాదిలో పాపులర్ అయిన ఈ ఉత్తరాది బ్యూటీకి భారీగానే ఛాన్స్‌లు వచ్చాయి. ఆ తరువాత కొన్ని తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ.., హాయ్ నాన్న చిత్రం మినహా ఏదీ ఆశించిన విజయాలను అందుకోలేదు. దీంతో అవకాశాలు ముఖం చాటేశాయనే చెప్పాలి. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో నటించిన డెకాయిట్ చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుని త్వరలో తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. ఇకపోతే అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రంలో ఒక నాయకిగా ఈ బ్యూటీ నటిస్తున్నారు. ఆ చిత్రం మాత్రమే చేతిలో ఉంది.

హిందీలో కొన్ని చిత్రాల్లో నటిస్తున్నా, తమిళంలో అవకాశాలు దోబూసులాడుతూనే ఉన్నాయి. ఈ మధ్య నటుడు ధనుష్‌తో ప్రేమాయణం అంటూ ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాన్ని ఈమె కొట్టి పారేశారు కానీ, ధనుష్‌కు జంటగా ఒక చిత్రంలో నటించడానికి సిద్ధం అవతున్నారనే ప్రచారం మాత్రం జరిగింది.అయితే అది ఇప్పటి వరకూ ఫైనలైజ్ కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మరో సంచలన నటుడు శింబుతో జత కట్టే అవకాశాన్ని అందుకున్నారన్నది తాజా సమాచారం. శింబు ప్రస్తుతం వెట్రిమారన్ దర్శకత్వంలో అరసన్ అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఉత్తర చెన్నై నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టార్ కథాంశంతో కూడిన ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది.

కాగా శింబు మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇంతకు ముందు ఓ మై కడవులే, డ్రాగన్ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను తెరకెక్కిన అశ్వద్ మారిముత్తు తాజాగా దర్శకత్వం వహించినున్న చిత్రంలో శింబు నటించనున్నారు. దీన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించనుంది. కాగా ఇందులో నటుడు సంతానం ముఖ్య భూమికను పోషించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతాన్ని అందించనున్నారు. కాగా ఇందులో నాయకిగా నటి మృణాల్ ఠాకూర్ నటించనున్నారన్నది తాజా సమాచారం. అరసన్ చిత్రాన్ని పూర్తి చేసిన తరువాత శింబు ఈ చిత్రంలో నటించడానికి రెడీ అవుతారట. మొత్తం మీద చాలా కాలం పోరాటం తరువాత మృణాల్‌కు కోలీవుడ్ ఎంట్రీ షురూ అయ్యిందన్నమాట.

# 'ఇష్టమొచ్చినట్లు రాసేస్తున్నారు'.. తనికెళ్ల భరణి వీడియో రిలీజ్

## నటుడు శివాజీ రాజా కుటుంబంలో విషాదం



టాలీవుడ్ ప్రముఖ నటుడు శివాజీ రాజా తండ్రి జి. రామరాజు(85) అనారోగ్యంతో కన్నుమూశారు. కుటుంబ సభ్యులు తెలుపుతున్న ప్రకారం ఆయన కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిసింది. వృద్ధాప్యం కారణంగా చికిత్స కూడా ఆయన శరీరం సహకరించకపోవడంతో హైదరాబాద్ మధురానగర్‌లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. రామరాజు అంత్యక్రియలు నేడు మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన మరణవార్త తెలిసిన తర్వాత శివాజీకి ఫోన్ కాల్ ద్వారా తన కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు మాట్లాడి ధైర్యం చెప్పారు.



సోషల్ మీడియా గురించి టాలీవుడ్ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడారు. తనికెళ్ల భరణి ఆస్తులు చూస్తే మీరంతా షాక్ అని ఒకరు థంబ్‌నెయిల్ రాసుకొచ్చారు. నిజంగా అది చూశాకా నేనే షాకయ్యా.. ఇంటిముందు అరడజన్ కార్లు కూడా ఉన్నాయని చూపించాడు. అదంతా చూసి మేము నవ్వుకున్నామని తెలిపారు. ఇప్పుడు ఒకదేశంపై యుద్ధం జరుగుతోంది.. నేను ఒక దేశానికి సపోర్ట్ చేస్తున్నట్లు.. ఒక వర్గానికి మద్దతుగా చేస్తున్నట్లు ఇష్టమొచ్చినట్లు పెట్టేస్తున్నారని తనికెళ్ల భరణి అన్నారు. నేను అన్ని వర్గాలు, మతాలను గౌరవిస్తానని.. ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు. నేను ఎప్పుడు ఇలాంటివి చేయలేదని.. భవిష్యత్తులో చేయనని తెలిపారు. ఇవీ చూసి నా మిత్రులు, శ్రేయోభిలాషులు బాధపడి ఉంటారని వెల్లడించారు. దయచేసి ఇలాంటి వాటిని ఎంకరేజ్ చేయొద్దు.. స్పందించవద్దని తనికెళ్ల భరణి కోరారు.

# విజయ్, రష్మికల రిసెప్షన్.. ఫ్యాన్స్‌కు విజ్ఞప్తి



విజయ్ దేవరకొండ , రష్మికల వివాహం ఫిబ్రవరి 26న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఉదయ్‌పూర్‌లో కొద్దిమంది సమక్షంలో వారిద్దరు వివాహం చేసుకున్నారు. అయితే, పరిశ్రమలోని ప్రముఖులతో పాటు పలు రాజకీయ నాయకుల కోసం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూడా కొద్దిమంది మాత్రమే పాల్గొననున్నారు. తాజాగా విరోష్ జోడి తమ ఫ్యాన్స్‌కు, ఈ వేడుకకు హాజరయ్యే అతిథులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 4న సాయంత్రం జరిగే రిసెప్షన్ వేడుకకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆహ్వానం అందిన అతిథులు మాత్రమే హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఆహ్వానం లేకుండా ఇతరులు ఈ వేడకకు వచ్చి ఇబ్బంది పడొద్దని ప్రకటనలో పేర్కొన్నారు. విజయ్, రష్మిక రిసెప్షన్ కోసం సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు కూడా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతను పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్‌ల ఆంక్షల నేపథ్యంలో ఆహ్వానం లేకుండా ఇతరులు, అభిమానులు ఈ కార్యక్రమానికి రావొద్దని, వచ్చి ఇబ్బందుల పాలు కావద్దని విరోష్ జంట కోరింది. మీ క్షేమమే మాకు ముఖ్యమని, మీరు ఎక్కడున్నా మీ బ్లెస్సింగ్స్ ఉంటాయని ఆశిస్తున్నట్లు టీమ్ తెలిపింది.

# నటీనటులు.. వస్తువులం కాదంటున్న హీరోయిన్



**సప్తమి గౌడ ఈ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చి, మహిళా నటీమణులందరూ ఈ విషయంలో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.**

కాంతార మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి సప్తమి గౌడ తాజాగా ఒక ముఖ్యమైన సామాజిక అంశంపై గళం విప్పారు. సినిమా ఫంక్షన్లు, ఆడియో లాంచ్‌లు, ప్రమోషనల్ ఈవెంట్స్ లాంటి పబ్లిక్ వేదికలలో హీరోయిన్లు, ఇతర నటీమణుల పట్ల కొంతమంది ఫోటోగ్రాఫర్లు, కెమెరా ఆపరేటర్లు ప్రవర్తిస్తున్న తీరును ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా సుదీర్ఘమైన పోస్ట్ షేర్ చేసి వార్తల్లో నిలిచారు. ఇకపై పెద్దతెర-బుల్లితెరకు స్టార్లతో పనే లేదు! జూమ్ చేసి ఫోటోలు తీస్తున్నారు పబ్లిక్ ఈవెంట్లలో తాము పాల్గొంటున్నది తమ వృత్తి పరమైన బాధ్యతల కోసం, కానీ కొందరు కెమెరామెన్‌లు అవసరం లేని విధంగా శరీర భాగాలపై జూమ్ ఇన్ చేస్తూ చిత్రీకరిస్తున్నారని సప్తమి గౌడ తన పోస్ట్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. సినీ ఇండస్ట్రీలోని మహిళలందరి తరఫున తాను మాట్లాడుతున్నానని, తమ పనిని, తమ టాలెంట్ ను ఫోకస్ చేయకుండా, అసంబద్ధంగా బాడీ పార్ట్‌లపై జూమ్ చేస్తూ ఫోటోలు, వీడియోలు తీస్తున్నారని, అది తమకు అసౌకర్యాన్ని కలిగించడమే కాకుండా అవమానంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏ మాత్రం సహించరానివని సప్తమి స్పష్టం చేశారు.ూశ్రీంశీ =ఘుఽ - యూత్ కోసం జియో హాట్‌స్టార్ కొత్త ప్లాన్ ప్రొఫెషనలిజం పాటించాలని కోరిన సప్తమి తాము ఇక్కడ ఉన్నది తమ నటన కోసం, తమ వృత్తి కోసమని, గౌరవప్రదమైన హద్దులను దాటి ప్రవర్తించడం సభ్యత కాదని, ఇది తమ హుందాతనాన్ని దెబ్బతీసే చర్య అని ఆమె తన నోట్ లో పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు ప్రొఫెషనలిజం పాటిస్తూ కనీస గౌరవం ఇవ్వాలని సప్తమి కోరారు. తన పోస్ట్‌కు నటీనటులం.. వస్తువులం కాదు(ూఅశీతీం అశీ శీఎఙవప్ం) అనే క్యాప్షన్ జతచేయడం ద్వారా ఈ సందేశాన్ని మరింత బలంగా తెలియజేశారు.ూశ్రీంశీ =ఘుఽ - గ్లోబల్ స్టార్ అక్కడ ఫోర్త్ ప్లేస్‌లో కూడా లేడా? ఇప్పటికే నోరు విప్పిన పలువురు సెలబ్రిటీలు ఈ సమస్య కొత్తది కాదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే పలువురు బాలీవుడ్ నటీమణులు కూడా పాపరాజీల ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేశారు. జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, నోరా ఫతేహి లాంటి సెలబ్రిటీలు గతంలోనే ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, సోషల్ మీడియాలో వ్యూస్ కోసం అసభ్యకరంగా చిత్రీకరిస్తున్న వీడియోలను తప్పుబట్టారు. డ్రెస్సింగ్ స్టైల్, నడక లాంటి అంశాలను కావాలని హైలైట్ చేస్తూ తీసిన క్లిప్‌లు వైరల్ కావడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.ూశ్రీంశీ =ఘుఽ - కథ నచ్చితే చిన్న పాత్రలైనా చేస్తా సప్తమి గౌడ ఈ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చి, మహిళా నటీమణులందరూ ఈ విషయంలో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలో మహిళల పట్ల గౌరవం పెరగాలని, పబ్లిక్ వేదికలలో కనీస నైతిక ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని ఆమె సందేశం స్పష్టం చేస్తున్నారు. కెరీర్ పరంగా చూస్తే, సప్తమి గౌడ పలు సినిమాలతో ఆడియన్స్ ను అలరించారు. రీసెంట్ గా రిలీజైన ది రైజ్ ఆఫ్ అశోక మూవీతో కూడా ఆమె ఆడియన్స్ ప్రశంసలు అందుకున్నారు. నటిగా ఎదుగుతున్న ఈ దశలోనే ఆమె పరిశ్రమలో మహిళల గౌరవంపై బహిరంగంగా మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# బ్లాక్ అండ్ వైట్ లో మృణాల్ అందాలు..

**పట్టుచీరలో ఇక తాజాగా ఈ సినిమా నుండి ఒక బ్యూటిఫుల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.**


**టాలీవుడ్ యంగ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ తన క్లాసిక్ లుక్స్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.**



సీతారామం మూవీతో అందరికి పరిచయం అయిన ఈ ముద్దుగుమ్మ తాజాగా షేర్ చేసిన బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు నెటిజన్ల మనసు దోచుకుంటున్నాయి. పట్టుచీరలో ముఖానికి నల్లటి బొట్టు, మెడలో సంప్రదాయ ఆభరణాలతో మృణాల్ ఒక దేవతలా మెరిసిపోతోంది. ఈ ఫోటోషూట్ చూస్తుంటే పాతకాలపు హీరోయిన్లను గుర్తు చేస్తోందంటూ అభిమానులు కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం..ూశ్రీంశీ =ఘుఽ - జిమ్‌లో టోన్డ్ బాడీ కోసం సంయుక్త కష్టం చూసారా? ూఎజవతీఅంవఎవత్ క్లాసిక్ లుక్‌లో మృణాల్ మ్యాజిక్.. వైరల్ అవుతున్న ఫోటోలు: మృణాల్ ఠాకూర్ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పంచుకుంటుంది. అయితే, ఈసారి ఆమె ఎంచుకున్న బ్లాక్ అండ్ వైట్ థీమ్ మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉంది. పట్టుచీర కట్టుకుని, కళ్ళలో ఒక రకమైన ఇంటెన్సిటీతో ఆమె ఇచ్చిన ఫోజులు ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. రంగుల ప్రపంచంలో బ్లాక్ అండ్ వైట్ ఫోటోలకు ఉండే విలువే వేరు, అది మృణాల్ లాంటి అందగత్తెకు తోడైతే ఇక చెప్పక్కర్లేదు. ఈ ఫోటోలు చూసిన వారంతా "అచ్చం పాతకాలపు బొమ్మలా ఉంది" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు - చీరకట్టులో గ్లామర్ డోస్ పెంచేసిన ప్రభాస్ బ్యూటీ! అడివి శేష్-మృణాల్ జంటగా : టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ మరియు మృణాల్ ఠాకూర్ తొలిసారి జంటగా నటిస్తున్న చిత్రం 'డెకాయిట్'. ఇక తాజాగా ఈ సినిమా నుండి ఒక బ్యూటిఫుల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అడివి శేష్ మార్క్ యాక్షన్ మరియు మృణాల్ మార్క్ ఎమోషన్ కలిపి ఈ సినిమాను చాలా ఇంట్రెస్టింగ్‌గా తెరకెక్కించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాలో మేజర్ హైలైట్ కాబోతోందని విడుదల ఐన పాట చుస్తే అర్థమవుతోంది.ూశ్రీంశీ =ఘుఽ - లేడీ బాస్ లుక్.. అదుర్స్ అంటున్న నెటిజన్స్! ఏప్రిల్ 10న థియేటర్లలోకి 'డెకాయిట్' గర్జన: ఈ సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఇంకొంత కాలం వేటింగ్ తప్పదు. ఇక 'డెకాయిట్' సినిమాను ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇది ఒక గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. అడివి శేష్ అంటేనే ఒక మినిమం గ్యారెంటీ కథ ఉంటుందని అందరికీ నమ్మకం, దానికి తోడు మృణాల్ ఠాకూర్ లాంటి పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ నటి తోడవడంతో అంచనాలు భారీగా పెరిగాయి. వేసవి కానుకగా రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి..

# బాలయ్యను ఒప్పించిన ఒకే ఒక్కడు!

**సూపర్‌స్టార్ రజనీకాంత్ ఈ మధ్య యంగ్ డైరెక్టర్లతో వర్క్ చేయడం మొదలు పెట్టారు. గతంలో 40 ఏళ్లు పైబడిన డైరెక్టర్లతో మాత్రమే వర్క్ చేస్తూ వచ్చిన రజనీ ఇప్పుడు పంథా మార్చుకున్నారు.**



సూపర్‌స్టార్ రజనీకాంత్ ఈ మధ్య యంగ్ డైరెక్టర్లతో వర్క్ చేయడం మొదలు పెట్టారు. గతంలో 40 ఏళ్లు పైబడిన డైరెక్టర్లతో మాత్రమే వర్క్ చేస్తూ వచ్చిన రజనీ ఇప్పుడు పంథా మార్చుకున్నారు. యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్లకే ప్రాధాన్యత నిస్తూ సినిమాలు చేస్తున్నారు. 35, 36 ఏళ్ల ఏజ్ ఉన్న యంగ్ డైరెక్టర్లతో ప్రస్తుతం సూపర్ స్టార్ సినిమాలు చేస్తున్నారు. ఇదే ఫార్ములాని ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి కూడా ఫాలో అవుతున్న విషయం తెలిసిందే. బాబి కొల్లితో చేస్తున్న యాక్షన్ డ్రామా తరువాత యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో ఓ హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాకు చిరు శ్రీకారం చుట్టనున్న విషయం తెలిసిందే. ూశ్రీంశీ =ఘుఽ - ఘాటుగా పార్వతి ఫోటో షూట్.. స్పెషల్ ఏంటి? ూఎజవతీఅంవఎవత్ ఈ జాబితాలోకి బాలయ్య కూడా.. ఇప్పుడు ఈ జాబితాలోకి నందమూరి బాలకృష్ణ కూడా చేరుతున్నాడు. గత కొంత కాలంగా నలభై ఏళ్లు పైబడిన డైరెక్టర్లతో మాత్రమే వర్క్ చేస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది. మారిన ట్రెండ్‌కు అనుగునంగా బాలయ్య యంగ్ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. అలా బాలయ్యని తనదైన మార్కు స్టోరీతో ఒప్పించిన ఒకే ఒక్కడు వివేక్ ఆత్రేయ. సీనియర్ డైరెక్టర్లతో మాత్రమే సినిమాలు చేస్తూ వస్తున్న బాలయ్యని సరికొత్త కథతో వివేక్ ఆత్రేయ ఒప్పించాడట. ఇటీవల నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ -సరిపోదా శనివారం-. ూశ్రీంశీ =ఘుఽ - సెట్ లో అయినా, ఇంట్లో అయినా.. గౌరవం ఇవ్వాల్సిందే! సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించి రూ.100 కోట్లకు పైనే రాబట్టింది. దర్శకుడిగా వివేక్ ఆత్రేయ రైటింగ్ స్కిల్‌ని, స్క్రీన్‌ప్లేలో తను చేసిన జిమ్మిక్కుల్ని ప్రశంసించేలా చేసింది. ఈ మూవీ తరువాత ఏడాదిన్నర గ్యాప్ తీసుకున్న వివేక్ ఆత్రేయ ఈసారి ఊహించని విధంగా నందమూరి బాలకృష్ణతో భారీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుడుతున్నాడు. ఇప్పటికే ఆయనకు స్టోరీ నెరేట్ చేసిన వివేక్ ఈ ప్రాజెక్ట్ విషయంలో బాలయ్య నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేలా చేశాడు. టాలీవుడ్ స్టార్ ప్రొడక్షన్ కంపనీ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని అత్యంత భారీ స్థాయిలో నిర్మించబోతోంది. ూశ్రీంశీ =ఘుఽ - గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసుకున్న దర్శకులు గాడిలో! లార్జర్ దెన్ లైఫ్ స్కేల్‌లో... -సరిపోదా శనివారం-లో లైట్ హార్టెడ్ యాక్షన్ ని చూపించిన వివేక్ ఆత్రేయ..బాలయ్యతో చేయబోతున్న మూవీతో మాత్రం ఓ రేంజ్‌లో యాక్షన్ బ్లాక్స్‌ని ప్లాన్ చేసి అందరిని షాక్‌కు గురి చేయబోతున్నాడట. స్టోరీ డిమాండ్ మేరకు ఈ మూవీ కోసం మాసీవ్‌గా భారీ స్థాయిలో బడ్జెట్‌ని కేటాయించబోతున్నారట. అంతే కాకుండా భారీ స్థాయిలో లార్జర్ దెన్ లైఫ్ స్కేల్‌లో ఈ ప్రాజెక్ట్‌ని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా దీన్ని రెండు భాగాలుగా రిలీజ్ చేయాలా లేక వన్ పార్ట్‌తోనే ఎండ్ చేయాలా? అనే చర్చలు జరుగుతన్నట్టుగా తెలిసింది. ూశ్రీంశీ =ఘుఽ - భర్తతో సమంత రంగుల పండుగ వచ్చే ఏడాది ఈమూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్, డైరెక్టర్ ప్లాన్ చేస్తున్నారట. బాలయ్య నటించనున్న 112వ ప్రాజెక్ట్ ఇది. దీనికి ముందు గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేస్తున్న మూవీలో నటిస్తున్నారు బాలయ్య. ముందు దీన్ని పీరియాడిక్ డ్రామా స్టోరీతో హై రేంజ్‌లో చేయాలని ప్లాన్ చేశారు. కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఇప్పుడు యాక్షన్ స్టోరీని ఎంచుకుని చేస్తున్నారు. ఇదిలా ఉంటే వివేక్ ఆత్రేయ, మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో రానున్న ఈ ప్రాజెక్ట్‌లో నటించే హీరోయిన్, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.

# సుకుమార్ మనసులో కపూర్ వారసురాలా



మరికొన్ని రోజుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -పెద్ది- నుంచి రిలీజ్ అయిపోతాడు. ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తయింది. మరికొన్ని రోజుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -పెద్ది- నుంచి రిలీజ్ అయిపోతాడు. ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తయింది. క్లైమాక్స్ షూట్ జరుగుతోంది. ఇంకా కొన్ని రోజుల్లో చరణ్ రిలీవ్ అవుతాడు. అటుపై రిలీజ్ పనుల్లో దర్శకుడు బుచ్చిబాబు బిజీ అవుతాడు. ఇప్పటికే చరణ్ డబ్బింగ్ పనులు కూడా మొదలు పెట్టాడు. చకా చకా ఆ పనులు పూర్తి చేస్తున్నాడు. ఇటు దర్శకుడు సుకుమార్ చరణ్ తో తెరకెక్కించాల్సిన సినిమా పనుల్లోనూ బిజీ అయ్యాడు. సుకుమార్ టీమ్ ఆ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఇందులో హీరోయిన్ ఎంపిక ఇంకా పూర్తి కాలేదు. ూశ్రీంశీ =ఘుఽ - చిరు బాక్సాఫీస్ డామినేషన్.. టాప్ లెక్క ఇదే.. ూఎజవతీఅంవఎవత్ చరణ్ కి జోడీగా ఏ నాయికను తీసుకుంటున్నారనే డిస్కషన్ ఇప్పటికే సోషల్ మీడియాలో మొదలైపోయింది. రష్మికా మందన్నా, సమంత, కృతి సనన్ వీళ్ల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ వీరంతా సుకుమార్ గత చిత్రాల్లో పని చేసిన వారే. -రంగస్థలం-లో సమంత-చరణ్ కాంబినేషన్ చూసారు. సుకుమార్ తెరకెక్కించిన -వన్- సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటించింది. అదే సుకుమార్ తెరకెక్కించిన -పుష్ప- సినిమా లో రష్మికా మందన్నా నటించింది. మళ్లీ సుకుమార్ వీళ్లలో ఒకరిని హీరోయిన్ గా తీసుకునే అవకాశాలు ఎంత మాత్రం లేవు. ూశ్రీంశీ =ఘుఽ - ఘాటుగా పార్వతి ఫోటో షూట్.. స్పెషల్ ఏంటి? సుకుమార్ హీరోయిన్లను రిపీట చేయడు. కొత్త భామల వైపే చూస్తాడు. ఈ నేపథ్యంలో చరణ్ కోసం కపూర్ వారసుల్ని అనుకుంటున్నట్లు వెలుగులోకి వచ్చింది. చరణ్ కి జోడీగా శ్రద్ధా కపూర్ ను తీసుకుంటే? ఎలా ఉంటుంది? అనే ఆలోచనను తన క్రియేటివ్ టీమ్ తో డిస్కస్ చేస్తున్నాడుట. అందుకు టీమ్ లో కొంత మంది సభ్యులు పాజిటివ్ గా స్పందించగా, మరికొంత మంది ఆమె కంటే ఉత్తమమైన నటిని సూచించినట్లు వెలుగులోకి వచ్చింది. శ్రద్ధాకపూర్ ప్రభాస్ తో నటించిన -సాహో -చిత్రాన్ని గుర్తు చేసి తెలుగు తెరపై ఫ్రెష్ ఫీలింగ్ రాదేమో అన్న సందేహం వ్యక్తం చేసారుట. ూశ్రీంశీ =ఘుఽ - సెట్ లో అయినా, ఇంట్లో అయినా.. గౌరవం ఇవ్వాల్సిందే! ఆమె కంటే చరణ్-సుకుమార్ లు తమతో పనిచేయని ఓ కొత్త నటిని తీసుకుంటే బాగుంటుందని భావిస్తున్నారుట. సుకుమార్ రాసిన పాత్రకు అనుభవంతో పని లేకుండా ఏ నటి అయినా సూటువుతందిట. మరి అంతిమంగా హీరోయిన్ విషయలో సుకుమార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అన్నది చూడాలి. హీరోయిన్ విషయంలో రామ్ చరణ్ కూడా కల్పించుకోడు. దర్శకుడికే పూర్తి స్వేచ్ఛనిచ్చి పాత్రకు సూట్ అయ్యే వారిని తీసుకోమంటాడు. అలా అంటే? సుకుమార్ ఇంకా కన్ఫ్యూజ్ అవుతాడు. ఎందుకంటే ఈయన కన్ఫ్యూజన్ మాస్టర్ అని అందరికీ తెలుసు. సుకుమార్ తనకన్నా చిన్నవారైనా, తన అసిస్టెంట్ అయినా సరే వాళ్ల మాటకు అంతే గౌరవం ఇస్తాడు. క్రియేటివ్ గా ఎవరు షేర్ చేసుకున్నా? వారిని ప్రోత్సహించడం సుకుమార్ ప్రత్యేకత.

# ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు



ఖమ్మం:లోకల్ గైడ్ :ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అడిషనల్ డిసిపి ఏఆర్ కుమారస్వామి అన్నారు.శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాస్కూల్ అడిషనల్ డిసిపి ఏఆర్ మాట్లాడుతూ..విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.ూజ విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతి అందజేశారు, పదో తరగతి పరీక్షకు వెళ్లే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్ అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంస్కృతిక నృత్యాలను, జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.అడిషనల్ డీసీపీ ఏఆర్ పిల్లలకు స్వయంగా భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నరసయ్య, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం



నారాయణపేట మార్చి 5లోకల్ గైడ్ : నారాయణపేట మండలం తిర్మలాపూర్ గ్రామంలో గురువారం నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఇందిరమ్మ ఇంటికి ప్రారంభోత్సవం చేశారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రెడ్డి డిసిసి మాజీ అధ్యక్షుల కుంభంశివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణ పేట మండలం తిరుమలపురం గ్రామం లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదోడి సొంతింటి కల నెరవేరు తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏ రాజు వార్డ్ మెంబర్ బొర్ర వెంకటయ్య,ఇ వెంకటయ్య యువ నాయకులు బొర్రవెంకటయ్య మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బొర్ర రాములు బొర్ర వాడేప్ప దస్తప్ప ఊరడి శీను కోటకొండ మండల నాయకులు ఎడ్ల రాజు ప్రభంజనరావు గ్రామస్థులు పాల్గొన్నారు

# నూతన జిజిహెచ్ నిర్మాణం
## స్పోర్ట్స్ వసతుల అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి



లోకల్ గైడ్ /సంగారెడ్డి: సంగారెడ్డి, జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో నిర్మించబడుతున్న 273 కోట్ల విలువైన నూతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఆసుపత్రి నిర్మాణ పనులు , మెడికల్ కళాశాల లో స్పోర్ట్స్ పనులను సమీక్షిస్తూ అధికారులను పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పాత భవనం లోఉన్న వంద పడకలను , టీహబ్బు ను రిలొకేట్ చేసి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు . అనంతరం మెడికల్ కళాశాలలో జరుగుతున్న క్రీడా అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం



జరుగుతున్న ఈ స్పోర్ట్స్ సదుపాయాలను మూడు నెలల్లోపు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల శారీరకాభివృద్ధికి, ఆరోగ్య పరిరక్షణకు, క్రీడా ప్రతిభ పెంపొందించడానికి ఈ సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జి జి హెచ్ లోని యూడీఐడి వార్డు ను కేన్సర్ డే కేర్ సెంటర్‌ను కూడా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు . జిల్లాలో వైద్య సేవల స్థాయిని మరింత ఉన్నతంగా తీసుకెళ్లేందుకు విభాగాలు సమన్వయంతో విధులు నిర్వహించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ, నిర్ణీత కాలానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష ప్యాడ్ల బహుకరణ





తుర్కపల్లి, మార్చి 5 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులతో పాటు, రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు షాదుల్లా టీం ఆఫ్ సర్వీస్ ద్వారా పరీక్ష ప్యాడులను బహుకరించారు .ఈ సందర్భంగా షాదుల్లా మాట్లాడుతూ ఏప్రిల్ 10 నుండి జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభా,రాణి, అధ్యాపక బృందం ,షాదుల్లా టీం సభ్యులు నాగపురి సాయిరాం అసిఫ్ బాల శంకర్ సాయి వంశీ లోకేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చ్ 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, కౌన్సిలర్ లకు వర్క్ షాప్ నిర్వహణ

ప్రతి కార్యాలయంలో పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లీయర్ చేయాలి

మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -05:లోకల్ గైడ్ :ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు గ్రామ, పట్టణంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలుపై గురువారం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. మార్చి 6న ఉదయం 10 గంటలకు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ అంశాలపై ప్రాధాన్యత తో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీనిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని, ఉదయం డిఎల్ పిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమీషనర్ ఫీల్డ్ లెవల్ లో తనిఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డుపై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, మేయర్ వంటి ప్రజాప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుద్ధ్యంపై పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, పట్టణాలలోని కౌన్సిలర్ లకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నా మని, దీనికి ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్లు పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆధ్వర్యంలో జరిగే సన్నాహక కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్టీసి ఎం. రాజేశ్వరి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి మాణిక్యాల దేవి కళ్యాణ మహోత్సవం.

మిర్యాలగూడ మార్చి 5 (లోకల్ గైడ్,తెలంగాణ )మన తెలంగాణ రాష్ట్రం వివిధ సంస్కృతులకు పుట్టినిల్లు. అనాదిగా వస్తున్నటువంటి కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు పండుగలు జాతరలు నేటికీ సజీవంగానే ఉన్నాయి. గొల్లల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమంతుల స్వామి, మాణిక్యాల దేవి దేవతలు కొలువైన గొల్లగట్టు జాతర దినభినావృద్ధి చెందుతూ భక్తుల కోరికలు తీరుస్తూ రాష్ట్రంలో పెద్దగట్టు దురాజ్ పల్లి లింగమంతుల జాతర తర్వాతా అత్యంత ప్రాచుర్యం పొందిన రెండువ అతిపెద్ద జాతర. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో నిడమనూర్ మండలం. ఎర్రబెల్లి గ్రామానికి చెందిన శ్రీశ్రీ లింగమంతుల స్వామి జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడే జాతర తరతరాల గొల్లల సంస్కృతి సాంప్రదాయ ఆచార కట్టుబాట్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఇది దేశం మొత్తంలో ఉన్న యాదవ జాతికి గొప్ప నిదర్శనం.

### లింగమంతుల స్వామి ఎర్రబెల్లి చరిత్ర:





పూర్వం శంకరుడు, పార్వతి దేవి అవతారము పడిమారీ శంకరుడు లింగమంతులస్వామిగా పార్వతి దేవి మాణిక్యాల దేవి గా జన్మించారు. వారి వివాహణాంతరం మాణిక్యాలదేవి లింగమంతులస్వామిని ఒక వరం కోరింది. అది ఏమనగా కృతాయుగంలో మన జన్మ సమాప్తం అవుతుంది. కాని కళయుగంలో మన కీర్తి కొనియాడి దేవతలుగా పూజింపబడాలని వరం కోరింది. ఆమే కోరిన ప్రకారంగా కళయుగం మొదటి దశకంలోనే ఈ ఎర్రబెల్లి గుట్టపైన బండ సోరికెలో నిలిచినారు. పోతరాజు పెద్దకుమారుడు భక్తరన్న ఆయన శిష్యులు అయిన బైకానివారు శివున్నీ కోలుస్తున్నారు. ఆ బైకాని వారిలో ఒకరు బుర్కల లింగయ్య గంగా స్నానానికి స్వామిని, తీసుకోని ఆధానం తీసుకోని ఎర్రబెల్లి గ్రామం గుట్ట వద్ద నుండి వెలుతున్న సమయంలో ఆయనపై లింగమంతుల స్వామి శిగం పూనకం రూపంలో వచ్చి కెవ్వున కేక వేసాడు..అప్పుడు ఆగట్టుకు ఒక వైపున మన్నెంవారు, మరియు మశిముక్కు వారు, మరియు గోపాలపురం వాస్తవ్యులు బోడవారు, కడారివారు, పగాడాల వారు, నల్లబోతు వారు. గొర్రెలను మందపెట్టి యున్నారు. ఆ సమయంలో వారి గొర్రెల మందకు తీవ్రమైన వ్యాధులు సోకి ఆనారోగ్యంతో ఉన్నవి.ఆ కేక శబ్దం విని బుర్కల లింగం వద్దకు వచ్చారు. అప్పుడు ఆయన మీ ఎర్రబెల్లి గుట్టపైన లింగమంతుల స్వామి వెలసినారు. మీరు అయన జాతర చేయండి మీ గొర్రెల మందలు సుబిక్షంగా ఉంటవి అని చెప్పి వెళ్లినారు. మా గొర్రెల మందలు సుభాక్షంగా వుంటే మీ జాతర చేస్తాము అని ముక్కగా, వారి గొర్రెలకు ఆనారోగ్యం తొలగి పోయింది. ఒక నెల తర్వాత బుర్కల లింగం బైకాని లింగం గంగా స్నానం చేసుకోని వచ్చారు. ఆ నాటినుండి ఇప్పటి వరకు జాతర నిర్విఘ్నంగా జరుగుతుంది.350 సం లకు పూర్వం చెంచు గూడెం ఉండేది దీనిని చెంచు రాజులు పరిపాలించేవారు. చెంచు రాజుకు ఐదుగురు కుమారులు జన్మించినారు చెంగు రాజుకు ఆడ బిడ్డా సంతానం లేక పొగ వారు శంకరుడికి కొండబిక్షం క్రింద పూజ చేయగా . శివుడు ప్రత్యక్ష మైతాడు.ప్రత్యక్షమైన శివుడు ఏమి కావాలో కోరుకొమ్మ నగా మాకు కూతురుని ప్రసాదించమని కోరుకుంటారు. అందుకు శివుడు వరం ప్రసాదిస్తాను కానీ నాకు ఏం ఇస్తారు అని అడగా అందుకు చెంచురాజు ఏం కావాలో అడుగమని శివుని అడుగుతారు అప్పుడు శివుడు మీకు జన్మించినటువంటి కుమార్తెను యుక్తవయసుకు వచ్చిన తర్వాతా నాకు ఇచ్చి కళ్యాణం చేయ్యాలని అడుగుతాడు దానికి వారు అంగీకరిస్తారు. కొంతకాలం తర్వాత చెంచురాజుకు ఆడసంతానం కలుగుతుంది. ఆమేకు చెంచు వనిత మాణిక్యాల దేవి అని నామకరణం చేయటం జరుగుతుంది. సౌదర్యవతి అయినటువంటి మణిక్యాలదీవి యుక్తవయసుకు వచ్చిన తర్వాతా శివుడు పరిణయం. ఆడమని అడుగుతాడు, అందుకు చెంచురాజు, దీరురాలు అయిన చెంచువనిత మాణిక్యాలదేవి ససేమిరా అంటుంది. ఆమే అంద చందాలకు లోనెటువంటి శివుడు లో పరుచు కోవటం కొరకు యుద్ధ ప్రకటిస్తారు. బలహీను రాలు అయిన చెంచు వనిత పారిపోయి గొర్రెల మందలు దాచుకోవటం జరుగుతుంది. శివుడు చెంచు గూడెంపై, వున్న గొర్రెలమందలో దూరి చెంచు వనితను ఎత్తుకురావటం, వివాహ చేసుకోవటం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమం అంతా మంగళవారం రోజు జరిగే మాణిక్యాల దేవి గొర్రెల మందలో ప్రవేశించే ఘట్టం కళ్లకు కట్టినట్టుగా కనబడుతుంది

**నోట్:** ఈ చరిత్ర అంతయు బైకాని వాళ్ళు చెప్పిన తాళ్లపత్ర గ్రంధాల ఆధారంగా ఖించబడినది.

# పంటల సాగుపై రైతులతో అధికారుల చర్చ గోష్టి.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఎటిఎంఎ ఆధ్వర్యంలో రైతులకు,వ్యవసాయ శాస్త్రవేత్తలకు గురువారం చర్చాగోష్టి నిర్వహించారు.బెల్లంపల్లి నియోజకవర్గంలోని సుమారు 40మంది రైతులకు కన్నాల రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చించారు.రైతులు ప్రస్తుతం వ్యవసాయంలో గమనిస్తున్న చీడ పీడలు తెలపగా వాటి నివారణ చర్యల గురించి చర్చించుకున్నారు.రైతులు మామిడిలో ప్రస్తుతం ప్రధాన చీడపీడల సమస్యలు సభ దృష్టికి తీసుకు రాగ కెవికె శాస్త్రవేత శ్రవంతి యాజమాన్యం పద్ధతులు వివరించారు.అదేవిధంగా కాసిపేట ఎఓ ప్రభాకర్ మాట్లాడుతు వివిధ పంటలలో ప్రస్తుతం వచ్చే తెగులు సమస్యలు వాటి నివారణ చర్యలు తెలిపారు.కన్నెపల్లి మండలం ఎఓ ప్రశాంత్ గ్లైసీల్ పత్తి వలన కలిగే దుష్ప్రభావాలు తెలియజేసారు.అంతేకాకుండా వేమనపల్లి ఎఓ వీరన్న సహజ వ్యవసాయం గురించి తెలుపగా,భీమిని ఎఓ యమున ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగించుకొనుటకు,ఫర్టిలైజర్ బుకింగ్ గురించి వివరించగా,నెన్నెల ఎఓ సృజన ఫార్మర్ రిజిస్ట్రీ గురించి,తాండూరు ఎఓ సుష్మ పిఎం కిసాన్ పథకం,విత్తన శుద్ధి గురించి వివరించారు.బెల్లంపల్లి ఎఓ సుద్దాల ప్రేం కుమార్ సమీకృత వ్యవసాయ విదానాలు వివరించారు.బెల్లంపల్లి ఎడిఏ రాజా నరేందర్ నేల పోషణ,సేంద్రియ కర్బన వృద్ధి,మట్టి పరీక్షల ప్రాముఖ్యత తెలియజేశారు.అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతు రైతులందరు వ్యవసాయ,ఉద్యానశాఖలోని వివిధ పథకాలు,సాగులో మెలుకువలకు కెవికె శాస్త్ర వేత్తలు వ్యవసాయం అధికారులను సంప్రదిస్తు నాణ్యమైన వ్యవసాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి,బిటిఎం సంధ్య,విశ్వమిత్ర,భీమిని బెల్లంపల్లి డివిజన్ ల రైతులు పాల్గొన్నారు.

# రైతులు,తమ ఉత్పత్తులను అమ్మడానికి ఏర్పాటు చేసిన అంగడి బజారు(సంత)ను అందరు వినియోగించుకోవాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

బూర్గుల గ్రామంలో అంగడి బజారు(సంత) ప్రారభోత్సవం

ప్రారభోత్సవంలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)రైతులు,తమ ఉత్పత్తులను వారంలో ఒకరోజు ఒకేచోట అమ్మడానికి ఏర్పాటుచేసిన అంగడి (సంతను) వినియోగదారులు ఉపయోగించుకొవాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఏర్పాటు చేసిన అంగడి బజారు (సంత) ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన తాజా వ్యవసాయ ఉత్పత్తులు దొరికే ప్రదేశం అంగడని ఇటువంటి అంగడి (సంతను)లో అనేక రకాల వ్యవసాయ ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులోకి తేవడానికి గ్రామ పెద్దలు మరియు పాలకవర్గం ఆలోచన మేరకు ఏర్పాటుచేసిన ఈ అంగడి బజారును(సంతను) వినియోగించుకొని గ్రామ మరియు రైతన్నల అభివృద్ధిలో పరిసర గ్రామాల ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని కోరుకున్నారు.అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడినకు పాలకవర్గానికి శాలువుతో సత్కరించి సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బూర్గుల గ్రామ సర్పంచ్ సి.రాజగోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ శివలీల రాజేందర్,మరియు పాలక మండలి,మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్,కసిరెడ్డి గూడ సర్పంచ్ లింగం గౌడ్,కుందేళకుంట సర్పంచ్ లక్ష్మి లక్ష్మణ్ నాయక్,మాజీ సర్పంచ్ ద్యాగ శంకర్,నేరెళ్ల చెరువు సర్పంచ్ భూపాల్ యాదవ్,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్,సి పోచయ్య, సి ప్రభాకర్,సి ఎల్లయ్య,లోకేష్ నాయక్, రమేష్ గ్రామ ప్రజలు పలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్, హాఫీజ్‌పేట్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రేమ్ నగర్ 'ఏ' బ్లాక్‌లోని హాఫీజ్ పేట మున్నూరు కాపు భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షుడు వాసాల రాజు పటేల్, అధ్యక్షుడు గాజుల మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి బత్తుల రవి పటేల్, కోశాధికారి మంగళరాపు చిన్న తిరుపతి పటేల్‌తో పాటు కమిటీ సభ్యులు తమ పదవుల బాధ్యతలు స్వీకరించి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, విద్యార్థులకు విద్యా సహాయం అందించడం, యువతకు ఉపాధి అవకాశాలపై మార్గదర్శనం చేయడం లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాదాపూర్ మాజీ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్, మున్నూరు కాపు పటేల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పటేల్, రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్ తదితరులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ పెద్దలు, మహిళా సభ్యులు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సంఘ నాయకులు హాజరైన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం కోకోనట్ జ్యూస్. బత్తుల సూరిబాబు



నల్గొండ టౌన్. మార్చి 5. లోకల్ గైడ్, :సర్వరోగ నివారణ, సంపూర్ణ ఆరోగ్యం కోసం కోకోనట్ జ్యూస్ ని సేవించి ఆరోగ్యంగా జీవించాలని షాపు నిర్వాహకులు బత్తుల సూరిబాబు సూచించారు. గురువారం పట్టణంలోని ఆర్ పి రోడ్ తాలూఖ్ దారి మసీదు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సత్యదేవ కోకోనట్ ట్రేడర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సూరిబాబు మాట్లాడుతూ కోకోనట్ జ్యూస్ ను సేవించడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అదేవిధంగా జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది అన్నారు. నీరసంగా ఉన్నవారు ఈ కొబ్బరి జ్యూస్ ను తీసుకోవడం ద్వారా శక్తిని పెంచుతుందని ప్రతి ఒక్కరు ఈ జ్యూస్ ను సేవించి ఆరోగ్యంగా జీవించాలని ఆయన సూచించారు. ఒక్క ఫోన్ చేస్తే నిమిషాలలో డోర్ డెలివరీ కూడా చేయబడును అని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి రాజు వినయ్ సత్తిబాబు శ్రీను జి కే మూర్తి సతీష్ నరసింహ తదితరులు ఉన్నారు..

## పదో తరగతి విద్యార్థుల కన్నీటి వీడ్కోలు

-ధాత పెన్నులు, ప్యాడ్లు వితరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 5 : సింగరేణి మండలం గాంధీనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కోమాట్లగూడెం లో పదవతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చక్కటి నృత్యలను ప్రదర్శించి అందరిని అక్కటుకున్నారు. పిల్లలు ఒక్కోరినీఒక్కరు కారాచలనం చేసుకుంటూ ఉపాధ్యాయుల వంకా చూసుకుంటూ కన్నీటి సంద్రంలో నిండిపోయినారు మళ్ళీ ఎప్పటికీ కలుస్తామో లేదో అన్న సందిగ్ధంలో పడీ కన్నీటి చిందించిన్నారు. ఈ కార్యక్రమం లో గాంధీనగర్ గ్రామ నీకి చెందిన సింగు వెంకటేశ్వర్లు పదో వతరగతి చదువుతున్నా విద్యార్థులపై మక్కువతో శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులకు పరీక్షలకు ప్యాడ్లు, పెన్నులు అందజేసినాడు. తదనంతరం విద్యార్థులు ఏమాత్రం ధైర్యం చెడకుండా మనోధైర్యాన్ని అలవార్చుకొని ఎటువంటి టెంక్షన్ కు గురికాకుండా నిదానంగా క్రమ పద్ధతి లో ప్రశ్నలకు జవాబులు రాయాలని, పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, హై స్కూల్ ప్రిన్సిపాల్ శారద, స్థానిక సర్పంచ్ జయసుధ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ లో 300 పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు



శంషాబాద్ ,మార్చ 5: ( లోకల్ గైడ్); శంషాబాద్‌రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో గురువారము ఏసీఎఫ్ శిబిరం ఆధ్వర్యంలో క్యాబ్ డ్రైవర్లు మరియు విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ సహకారంతో జరిగింది. ఈ సందర్భంగా విమానాశ్రయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి గొంతు పరీక్షలు, ఛాతీ ఎక్స్‌రేలు తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 300 మందికి పైగా కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన వైద్య సూచనలు అందించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సంచాలకులు డాక్టర్ రాజేశం, డాక్టర్ శ్రీ ఘన, డాక్టర్ ఎన్. అనిల్ కుమార్, డాక్టర్ పాయల్, డాక్టర్ నవీన్, డాక్టర్ ఆదిత్య, శ్రీనివాసులు, సురేష్, జితేందర్, జిల్లా కార్యక్రమ పర్యవేక్షకులు శ్రీనివాసులు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విల్సన్, విజయ్ కుమార్, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్వైజర్ నరేష్ కుమార్, టిబి ఆరోగ్య బృంద సభ్యుడు మధుబాబు, రహీం, సీనియర్ ప్రయోగశాల పర్యవేక్షకులు సలీం, సాగర్, శ్రీనివాస్ రెడ్డి, రేడియాలజిస్ట్ జయేందర్, త్రివేణి, అనిత, సురేఖ, ప్రసన్న లక్ష్మి, జిఎంఆర్ విమానాశ్రయ మేనేజర్ రామస్వామి, శ్రీనివాస్, సతీష్, ఏఎన్ఎం ఆశ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ స్థానాలలో బీసీలకు రెండు సీట్లు కేటాయించాలి

-రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలలో బీసీలకు కనీసం రెండు సీట్లు కేటాయించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకుండా రెండు స్థానాలను ఓసీలకు కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో సుమారు 56 శాతం జనాభా ఉన్న బీసీలకు చట్టసభలలో కనీసం 15 శాతం సీట్లు కూడా దక్కడం లేదన్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలను బీసీ నాయకులకు కేటాయించి సామాజిక న్యాయం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ విషయంలో చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ ప్రకటించ బోయే రాజ్యసభ అభ్యర్థులలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సమర్థవంతమైన ఇద్దరు బీసీ నాయకులను ఎంపిక చేసి రాజ్యసభకు పంపితే కాంగ్రెస్ ప్రభుత్వం తన సామాజిక న్యాయ వైఖరిని ప్రజలకు స్పష్టంగా తెలియజేసినట్ల వుతుందని అన్నారు. బీసీలకు రాజ్యసభలో రెండు స్థానాలు కేటాయించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని భేరి రామచంద్ర యాదవ్ హెచ్చరించారు.

## రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 5 (లోకల్ గైడ్) రైతుభరోసా నిధులను తక్షణమే విడుదల చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని లిసీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వన్నీ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకంపై గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, ఆచరణలో మాత్రం విఫలమైంది. జిల్లాలో రైతు భరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో ఇప్పటికీ నిధులు జమ కాక పోవడంతో ఆర్థికఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలుగా ప్రకటించి, రూ.12 వేలకు కుదించి, అది కూడా రెండు ఎకరాల వరకు పూర్తిగా అందించలేకపోయారు. రైతుభరోసా నిధుల విడుదలలో కొనసాగుతున్న ఆలస్యం రైతులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. వానాకాలం, యాసంగి సీజన్లలో పంట పెట్టుబడికి అందాల్సిన సాయం ప్రతి ఏడాది ఆలస్యమవుతుండటంతో రైతులు ప్రభుత్వ ప్రకటనలకే పరిమితమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు పూర్తయ్యాక వెంటనే రైతుభరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రకటన అమలు కాలేదు. ఫిబ్రవరి నెల 17న నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్న ప్రచారం గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించినా, దీనిపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడలేదు. దీంతో రైతులు ఆశగా ఎదురుచూస్తూ నిరాశ చెందుతున్నారు. యాసంగి సీజన్ ప్రారంభమై రెండు నెలలు దాటిపోయినా, పంట పెట్టుబడిసాయం అందక రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు ప్రయివేట్ వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సి వస్తోంది. కొందరు రైతులు అధికవడ్డీకి అప్పులు తెచ్చి తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని లేనియెడల రైతులతో కలిసి ఆందోళన చేపడతామని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే బీజేపీ మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళా దినోత్సవాన్ని జరపండి.

ప్రగతిశీల మహిళా సంఘం పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 5. (లోకల్ గైడ్) శ్రామిక మహిళల ఉపాధి పై మోడీ ప్రభుత్వం జరుపుతున్న దాడికి వ్యతిరేకంగా మార్చి 1నుండి 8 వరకు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతంగా జరపాలని, మార్చి 7 న జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో జరిగే సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్రమ్మ పిలుపునిచ్చారు. నార్కట్ పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో పి.ఓ.డబ్ల్యూ ఆధ్వర్యంలో ఉపాధి హామీ మహిళా కూలీలతో సమావేశం నిర్వహించారు.అనంతరం పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర కమిటీ ముద్రించిన అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర పాల్గొని మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గ మహిళల పై పనిభారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు పెంచుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి, బడ్జెట్లో కోతలు విధిస్తూ క్రమంగా ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఇది 26 లక్షల కోట్ల ఉపాధి జాబ్ హోల్డర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధికంగా పని దొరికేది మహిళలకు, దళిత, ఆదివాసి, గిరిజనులకు మాత్రమేనని ఆ చట్టాన్ని రద్దు చేస్తే ఆ సామాజిక వర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. పేరు మార్చిన ఈ పథకానికి 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు ఖర్చులు భరించాలని నిర్ణయించడం అంటే దాన్ని క్రమంగా ఎత్తివేసే ఆలోచనేనని అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చట్టాలలో మార్పులు చేస్తూ ముఖ్యంగా మహిళ శ్రామిక వర్గంపై భారాలు మోపడానికి పూనుకున్నదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని 1 నుండి 8 వరకు గ్రామ గ్రామాన నిర్వహించాలని ూఔ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని అందులో భాగంగా 7న జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో సభ నిర్వహిస్తున్నామని, ఈసభ కు మహిళా లోకం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకులు తోడుసు జయ లక్ష్మి, మట్టిపెల్లి లింగమ్మ, పజ్జూరు పద్మ, చిరబోయిన కళమ్మ, మీడిదొడ్డి ధనమ్మ, పజ్జూరు స్వరూప, సత్తమ్మ, గొలుసుల యాదమ్మ, ఖమ్మశిపాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి....



తిరుమల పాలెం :లోకల్ గైడ్ :తిరుమలాయపాలెంలో పర్యటించి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటిప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కలిగించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం తిరుమలాయపాలెంలో పర్యటించి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సుమారు 26 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 39 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో 26 కోట్ల వ్యయంతో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. గిరిజనులు అధికంగా ఉండే ఈ మండలం లో ఎటువంటి అత్యవసర వైద్య సహాయానికి అయినా ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడ ప్రసవాలకు అవసరమైన వసతులు కల్పించి స్టాఫ్ నియామకం చేశామని అన్నారు.100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లా ఆసుపత్రిని మరిపించే విధంగా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, ఆసుపత్రిలో వైద్యులు అర్థ రాత్రి వెళ్ళినా అందుబాటులో ఉంటారనీ నమ్మకం కల్పించాలని అన్నారు. వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, ఇటీవలే ఇల్లెందు, చర్ల , పినపాక పర్యటనలో ప్రభుత్వ ఆసుపత్రులు పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగిందని, అక్కడ సిబ్బంది మంచి పని తీరుతో అద్భుత ఫలితాలు వస్తున్నాయని అన్నారు. కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో ఆసుపత్రి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వైద్యులు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే వైద్య సిబ్బందికి ప్రత్యేక బహుమతులు పాలేరు నియోజకవర్గంలో అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో రెండు 100 పడకల ఆసుపత్రులను నిర్మించడంతోనే వైద్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తెలుస్తుందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి కావాలని, వైద్య శాఖలో పనిచేసే సిబ్బంది తిరుమలాయపాలెం హెడ్ క్వార్టర్ లో నివసించాలని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆసుపత్రులను నిరంతరం తనిఖీ చేస్తూ, వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు .అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తిరుమలాయపాలెంలో ఉన్న 30 పడకల ఆసుపత్రినీ 100 పడకలకు విస్తరిస్తున్నామని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం వల్ల ఖమ్మం ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. 6 నెలల నుంచి ఇక్కడ ప్రసవాలు కూడా పెరుగుతున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం 39 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ. డా. చందు నాయక్, హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, ఎంపీడీఓ సిలాబ్ సాహెబు, తహసిల్దార్ విల్సన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నిర్వహణపై నేడు మహబూబ్ నగర్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశం

- హాజరుకానున్న జిల్లా ఇంచార్జి మంత్రి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు.
- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు.
- గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో షెడ్యూల్డ్ ప్రకారం రోజు వారీ కార్యక్రమాలు
- పకడ్బందీగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.



మహబూబ్నగర్ మార్చ్ 5 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్) రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులోని ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోవివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి అమలు చేసేందుకు "ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని , నిర్దేశించిన తేదీల ప్రకారం రోజూ వారీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికపై ఈ నెల 6 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశాన్ని మహబూబ్ నగర్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ ప్రకారం ఆయా శాఖల అధికారులందరూ తమకు నిర్దేశించిన తేదీల్లో క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో, బాధ్యతగా కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నదని, ఇందులో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ఫైల్స్ క్లియరెన్స్, ఆరోగ్యం, విద్య సంక్షేమం, వ్యవసాయం, మహిళలు ,యువత, క్రీడలు, పర్యావరణం, డ్రగ్స్ నివారణ, రహదారి భద్రత తదితర అంశాలపై షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామసభలు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించి వారిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు . ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే ప్రత్యేక పనులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అమలు చేసిన కార్యక్రమాలు చేపట్టనున్న కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య కార్యక్రమాలు, ప్రత్యేకించి హెచ్ పి వి వ్యాక్సినేషన్, సోలార్ విద్యుత్ ,జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచే కార్యక్రమాలు, పిల్లలకు గుణాత్మక విద్య అందించడం, డ్రగ్స్ నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, జాబ్ మేళా నిర్వహణ, పర్యావరణంలో భాగంగా నర్సరీల పంపకం, వివిధ పథకాల కింద ఇప్పటివరకు లబ్దిదారులకు చేకూర్చిన లబ్ది వంటి వాటిని గ్రామ సభలలో వివరించడం, యువజన వారోత్సవంలో భాగంగా నిర్వహించే మండల స్థాయి కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు భాగస్వాములుతీ కావాలని, అలాగే అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమాల వంటివి నిర్వహించాలని చెప్పారు. ఈనెల 6 నుండి 15 వరకు అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో శానిటేషన్ కార్యక్రమాలతో పాటు, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు చేపట్టాలని,పెండింగ్ ఫైల్స్ సెక్షన్ వారీగా ఆయా శాఖల్లో లిస్ట్ రూపొందించి క్లియర్ చేయాలని అన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఆయా శాఖల వారిగా సాధించిన అభివృద్ధిపై ప్రజలందరికీ తెలియజేయాలని, అన్ని కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలని సూచించారుఆయా శాఖల అధికారులు తమకు సంబంధించిన షెడ్యూల్డ్ ప్రకారం ఆయా రోజుల్లో చేపట్టే కార్యాచరణ తో సిద్ధంగా ఉండాలని సూచించారుజిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా,మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా కార్యక్రమాలు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని షెడ్యూల్డ్ వారీగా రోజూ వారీ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా అంశాల వారిగా నిర్వహించాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ,ఆర్.డి.ఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ లు,జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499